
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




బాష్పాంజలి
ఆత్మీయ మిత్రులు,
అద్వితీయమైన వ్యక్తిత్వం,
మా సంస్థల శ్రేయోభిలాషి
దుగ్గిరాల ప్రభాకర్ గారి
ఆకస్మిక మరణం మాకు తీరని లోటు...
వారి ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని కోరుకుంటూ...
ఘన నివాళులర్పిస్తూ....
-వీర్ల శ్రీరామ్ యాదవ్, వార్తాప్రభ



| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 260 Issue No : 260 | ది. 24-12-2025 Date : 24-12-2025 | బుధవారం Wednesday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/- |
|---|---|---|---|---|---|---|


# అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్య వైద్యం అందాలి : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**వనపర్తి,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందాలని, బలమైన సమాజాన్ని నిర్మించినప్పుడే బలమైన దేశం తయారవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రధానమంత్రి కలలు కంటున్న వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ విద్య, వైద్యం, ఆర్థికంగా సాధికారత సాధించాలన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వనపర్తి జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సాదర స్వాగతం పలికారు. కలెక్టరేట్ ఆవరణలో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్, ఆ వెంటనే వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్, విద్యార్థుల యొక్క సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను తిలకించారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, గవర్నర్ స్పెషల్ సెక్రటరీ భవాని శంకర్, ఎస్.పి.డి. సునీత లు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందేలా క ృషి చేయాలని సూచించారు. బలమైన సమాజాన్ని నిర్మించినప్పుడే బలమైన దేశం తయారవుతుందని పేర్కొన్నారు. సమాజ అభివ ృద్ధిలో కవులు, కళాకారులు, రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే సమాజం పూర్తిస్థాయిలో అభివ ృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. క్షయరహిత సమాజాన్ని నిర్మించాలన్నా, బాల్యవివాహాలను నిర్మూలించాలన్నా కవులు, కళాకారులు, రచయితల గళం ఎంతో కీలకమన్నారు. వీరంతా సమాజంలో భాగస్వాములై తమ గళాన్ని వినిపించాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రత్యక్షంగా పరస్పర మానవ సంబంధాలతోనే సమాజంలో సాధికారత సాధ్యమవుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో క్షయ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జిల్లా యంత్రాంగం చేస్తున్న క ృషి అభినందనీయమన్నారు. అదేవిధంగా జిల్లాలో ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ ఉండాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం హెల్త్ యాప్ ని స ృష్టించడం చాలా అదుతేమని గవర్నర్ కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రొఫైల్ తో పాటు, జిల్లాలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, మహిళా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల గురించి గవర్నర్ కు వివరించారు. క్షయ రహిత జిల్లా గా తీర్చిదిదేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ, మిషన్ మధుమేహ ద ృష్టి కార్యక్రమాలను వాటి లక్ష్యాలను వివరించారు. పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో వంట కోసం చేపట్టిన గ్యాస్ సిలిండర్ కనెక్షన్స్ కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. వనపర్తి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం చిత్రపటం, మెమెంటో తో సత్కరించారు.

# ఈవీ బస్సు 'పల్లె వెలుగు' అయినా ఏసీనే

- వచ్చే ఏడాది కొత్తగా 1,450 ఎలక్ట్రిక్ బస్సులు
- కేంద్రం నుంచి రానున్న మరో 1,050 ఈవీలు
- పుష్కరాల కోసం గోదావరి జిల్లాల్లో ముందుగా ఛార్జింగ్ స్టేషన్లు
- ఏపీఎస్ ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్దేశం



**అమరావతి, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశ పెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, రానున్న గోదావరి పుష్కరాలను ద ృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని...వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో మంగళవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదేళ్లలో 8,819 డీజిల్ బస్సుల స్థానంలో ఈవీ బస్సులను ప్రవేశ పెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇంకా 8 ఏళ్ల కన్నా ఎక్కువ కాల పరిమితి ఉన్న బస్సులను ఈవీలుగా మార్పిడి చేయాలని నిర్దేశించారు. ప్రయాణికుల అవసరాలు తీర్చేలా, సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. స్త్రీ శక్తి - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకి తగినట్టుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

**పర్యావరణహితంగా ప్రజా రవాణా..** రాష్ట్రంలో పర్యావరణహితమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా ఈవీ బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి దశలవారీగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సీఎన్జీ బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు. దీంతో కాలుష్యం తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. అలాగే ఈ బస్సుల మెయింటెనెన్స్ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించాలన్నారు. స్వయం సమ ృద్ధి సాధించేలా... రైల్వే శాఖ తరహాలో ఏపీఎస్ఆర్టీసీ కార్గో రవాణాపై మరింత ద ృష్టి పెట్టాలన్నారు. అన్ని బస్ స్టేషన్లకు వాణిజ్యపరంగా మరింత ఆదాయం వచ్చేలా ఆలోచన చేయాలన్నారు. మరోవైపు పీఎం - ఈ బస్ సేవా పథకం కింద 750 ఈ-బస్సులు రాష్ట్రానికి అందిస్తోందని, అలాగే తిరుమల-తిరుపతికి మరో 300 ఈ-బస్సులు ఇచ్చేందుకు కూడా కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించదని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు-వెల్లూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సీఎన్జీగా మార్చే పైలట్ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతమైందని అధికారులు చెప్పారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దండి.. కొత్త సర్పంచులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఉద్దేశించి ఆయన మంగళవారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన వారిని "సోదర సోదరీమణులు" అని ఆప్యాయంగా సంబోధిస్తూ, వారిపై ఉన్న గురుతర బాధ్యతను గుర్తుచేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజాప్రతినిధులు, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం సూచించారు. "మంచి పాలన అందించి, మీ పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి" అని సీఎం ఆకాంక్షించారు. అవినీతికి తావు లేకుండా, పారదర్శకమైన పాలనను ప్రజలకు చేరువ చేయాలని, తద్వారా ప్రజల మన్ననలు పొందాలని ఆయన కొత్త పాలకవర్గాలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల అభివ ృద్ధి రాష్ట్ర అభివ ృద్ధికి పునాది అని, పల్లె ప్రగతికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా, గ్రామాభివ ృద్ధే ధ్యేయంగా సర్పంచులు, వార్డు సభ్యులు కలిసికట్టుగా ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో యువత, విద్యావంతులు అధిక సంఖ్యలో బాధ్యతలు చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వారి నూతన ఆలోచనలతో గ్రామాల రూపురేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించి, తమ గ్రామాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# తెలంగాణలోని ఉప సర్పంచ్ లకు బిగ్ షాక్..?




**హైదరాబాద్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 22 న కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్స్ ప్రమాణస్వీకారం చేశారు. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉప సర్పంచ్ లకు బిగ్ షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉప సర్పంచ్ కు చెక్ పవర్ ను రద్దు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో కొత్తగా ఎన్నికైన ఉప సర్పంచులకు తీరని నిరాశను మిగిల్చిందని చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. 2025 పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ పదవికి విపరీతమైన డిమాండ్ పెరగడానికి ఈ 'జాయింట్ చెక్ పవర్' ప్రధాన కారణమైన విషయం తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయంతో కొత్తగా ఎన్నికైన ఉప సర్పంచులకు తీరని నిరాశను మిగిల్చిందని చెప్పొచ్చు. 2018 లో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం.. గ్రామంలో పనులకు నిధులు విడుదల కావాలంటే సర్పంచ్ అలాగే ఉప సర్పంచ్ కు జాయింట్ చెక్ పవర్ అధికారం ఉండేది. సర్పంచ్ తో పాటుగా ఉప సర్పంచ్ కూడా సంతకం చేస్తేనే నిధులు విడుదల జరిగేది. అయితే తాజాగా ఈ హోదాను ఉప సర్పంచ్ లకు రద్దు చేస్తున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఉప సర్పంచ్ లు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఈ జీవోను ప్రభుత్వ వర్గాలు కొట్టిపారేస్తున్నాయి. దీనిపై తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దు చేసినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపింది. ఇటువంటి ఏ నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదని పేర్కొంది. ఇక ఇటీవలే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరిన విషయం తెలిసిందే. డిసెంబర్ 22 న కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ లు ప్రమాణస్వీకారాలు చేశారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన బాధ్యతలను వారికి అప్పజెప్పారు. దాంతో గ్రామాల్లో ఇప్పటి వరకు కొనసాగిన ప్రత్యేక అధికారుల పాలన సర్పంచ్ లు, వార్డు సభ్యుల రాకతో ముగిసిపోయింది.

# అమరావతి ఆంధ్రుల రాజధాని... ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం



**అమరావతి,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. జూన్ 2, 2024 నుంచి ఇది అమల్లోకి రాగా, నగరానికి ప్రత్యేక పిన్ కోడ్, ఎస్టీడీ కోడ్లను కేటాయించనున్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని గా అమరావతిని ఆమోదముద్ర వేసింది. జూన్ 2 వ తేదీ 2024 నుంచి ఇది అమలులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని కాదని విశాఖపట్నం ను రాజధానిగా చేసేందుకు అనేక ప్రయత్నాలు చేసి విఫలమైంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమరావతి అభివృద్ధి పై ద ృష్టి పెట్టడమే కాకుండా పెద్ద ఎత్తున నిధులు సమీకరించి వేగంగా పనులు పూర్తి చేయిస్తున్నది. రాజధాని విషయంలో మరోసారి తప్పు జరక్కుండా ఉండేందుకు శాశ్వత చర్యలను చేపట్టింది. భవిష్యత్తులో రాజధాని నగరానికి న్యాయపరంగా చిక్కులు రాకుండా ఉండేందుకు అటార్నీ జనరల్ తో కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతున్నది. ఇప్పటి వరకు హైదరాబాద్ నగరం మాదిరి అమరావతికి ప్రత్యేకంగా పోస్టల్ పిన్ కోడ్, బీఎస్ఎన్ఎల్ ఎస్టీడీ, ఐఎస్డీ కోడ్ లు లేవు. రాజధాని నగరం అమరావతి అని గుర్తుండేలా ప్రత్యేకంగా పిన్ కోడ్ లు, ఎస్డీడీ కోడ్ లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ కేటాయించనున్నది. ఏపీ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సంస్థలు, కార్యాలయాలు ఇక నుంచి అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇటీవలే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకుల జోనల్ కార్యాలయాలు, ఆర్బీఐ ప్రధాన కార్యాలయం భవనాలకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆడిటర్ జనరల్, మింట్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్, ఆర్కియాలాజికల్, పరిశోధనా సంస్థలు వంటి కార్యాలయాలు అమరావతి లోనే ఏర్పాటు అవుతాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం అమరావతిని నిర్వీర్యం చేసేందుకు మూడు రాజధానుల ప్రతిపాదనను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. విశాఖపట్నం అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్ గా, అమరావతిని లెజిస్లేచర్ క్యాపిటల్ గా, కర్నూలును జ్యూడిషియల్ క్యాపిటల్ గా ఉంటాయని ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమతుల్య అభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నామని వివరించింది. దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో ఉన్న మూడు రాజధానుల నమూనా ను అనుసరిస్తున్నామన్నారు. మన దేశంలో మహారాష్ట్ర, కర్నాటక లో రెండు చోట్ల అసెంబ్లీ లు నిర్వహిస్తున్నారని వైసీపీ నాయకులు అప్పట్లో ప్రచారం చేసుకున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, మధ్యాంధ్ర ప్రాంతాల మధ్య యాస, భాషల్లో ఎప్పటి నుంచో తేడాలున్నాయని వాదించింది. ఇందుకు భౌగోళికరపరమైన వాతావరణం, నేల స్వభావం, సముద్ర తీరం వంటివి కూడా కారణాలు అని వెల్లడించింది. మధ్యాంధ్ర జిల్లాలు అయిన గుంటూరు, క ృషా?, ఉభయ గోదావరి జిల్లాలు ఎంతో అభివ ృద్ధి సాధించాయి. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు ఇప్పటికీ వెనకబడి ఉన్నాయి. వాటిని కూడా సమంగా అభివ ృద్ధి చేయడానికే మూడు రాజధానులను ఏర్పాటు చేయాలని వైసీపీ ప్రభుత్వం చెప్పుకొచ్చింది. 2020 లో ఏపీ అసెంబ్లీ ఈ ప్రతిపాదనకు సంబంధించి బిల్లును ఆమోదించగా, అమరావతి రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వైసీపీ మినహా అన్నీ పార్టీలు ఉద్యమానికి మద్దతు పలికాయి. భూములు కోల్పోయిన వేలాది మంది రైతులు, రాష్ట్ర ప్రజలు నిరసన కార్యక్రమాలు, పాదయాత్రలు నిర్వహించారు. ఏపీ హైకోర్టు మూడు రాజధానుల ఏర్పాటును కొట్టివేయంతో వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టు లో అప్పీల్ చేసింది. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మూడు రాజధానుల ముచ్చటకు ముగింపు పలికింది.


**శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,**

**పాటిమీద, జగన్నాధపురం, గుడివాడ టౌన్, కృష్ణాజిల్లా.**

**షార్ట్ సీల్డు టెండర్/కొటేషన్ ప్రకటన**

కృష్ణాజిల్లా,గుడివాడ పట్టణం, పాటిమీద, జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాసం మహోత్సవములలో భాగముగా ది.30.12.2025 వ తేదిన ముక్కోటి/వైకుంఠ ఏకాదశి పర్వదినము సందర్భముగా ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రకారంగా ది.24.12.2025 వ తేదీ గం.10:00 ల నుండి 10:30 ని.ల వరకు టెండర్ షెడ్యూల్/కొటేషన్ ఇచ్చుట మరియు గం.11:00 ల లోపు టెండర్/కొటేషన్ షెడ్యూల్ తీసుకున్న వారు పూర్తి చేసిన టెండర్లను/ కొటేషన్ లను దేవస్థానం కార్యాలయము వారికి అందజేసిన, తదుపరి గం. 11:00 లకు టెండర్ దారుల సమక్షంలో శ్రీ తనిఖీ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్ లను తెరచి అందు వచ్చిన టెండర్లను తీసుకొని నేగోషియేషన్ వేలము నిర్వహించెదరు. ఆసక్తి గలవారు సదరు టెండర్లలో పాల్గొనగలరు.

| వ. నెం. | టెండర్ వివరములు | టెండర్ కాలపరిమితి | ధరావత్తు మొత్తము రూ. | టెండర్ షెడ్యూల్ ఖరీదు |
|---|---|---|---|---|
| 1. | ఉత్తర ద్వారం & రహదారి అలంకరణ | 30.12.2025 ఒక్క రోజు మాత్రమే | రూ.5,000/- | 100/- |
| 2. | సభాభవనము & సింహ ద్వారములు అలంకరణ | | రూ.5,000/- | 100/- |
| 3. | ఎలక్ట్రికల్ డెకరేషన్ & లైటింగ్ | | రూ 5,000/- | 100/- |
| 4. | ప్రసాదములు తయారీ | | రూ.2,000/- | 100/- |
| 5. | క్యూ లైన్స్ ఏర్పాటు | | రూ. 1,000/- | 50/- |

**గమనిక :-** పైన తెలిపిన టెండర్ లకు సంబందించిన టెండర్ షెడ్యూల్ ది. 24.12.2025 వ తేదీ గురువారం గం.10:00 లకు టెండర్లు తీసుకున్నవారు వారి ఆధార కార్డు నఖలు జతపరిచి పూర్తి చేసిన టెండర్లను/కొటేషన్ లను దేవస్థానం కార్యాలయము నందు సమర్పించిన, తదుపరి గం.11:00 లకు హాజరు అయిన టెండర్ దారుల సమక్షంలో టెండర్ లను తెరవబడును. తదుపరి నేగోషియేషన్ వేలము నిర్వహించెదరు ఇతర వివరములు దేవస్థానం వారి కార్యాలయము పనివేళలలో స్వయంగా గాని ఫోన్ ద్వారా గాని అడిగి తెలుసుకొనగలరు.

సం//- కందుల వేణు గోపాల రావు
కార్యనిర్వహణాధికారి
సెల్: 9705927116


# మరో 11 మంది ఐఏఎస్ లకు పదోన్నతులు

**హైదరాబాద్, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో 11 మంది ఐఏఎస్లకు పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. 2013 బ్యాచ్ ఐఏఎస్లకు అడిషనల్ సెక్రటరీ హోదా కల్పించింది. పదోన్నతులు దక్కిన వారిలో శషాంక్, అద్వైత్ సింగ్, శ ృతి ఓజా, శ్రీజన, వినయ్, శివలింగయ్య, వాసం వెంకటేశ్వర్, హన్మంతరావు, హైమావతి, ఎం.హరిత, కె.హరిత ఉన్నారు.

**ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**

- 7లో

# ఆప్కోలో భారీ డిస్కౌంట్ అమ్మకాలు

## -రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**తాడేపల్లి/అమరావతి,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** రానున్న సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని ఆప్కో షో రూమ్ ల్లో భారీ డిస్కౌంట్ అమ్మకాలు చేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 60, 50, 40 శాతాల డిస్కౌంట్ ల పై చేనేత వస్త్రాలను విక్రయించనున్నామని, ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తిరుమల వెంకన్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా తిరుపతిలో చేనేత బజార్ నిర్వహించనున్నామన్నారు. మరో రెండ్రోజుల్లో చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాలను కొనుగోలు చేయనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో చేనేత, జౌళి శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మెగా క్లస్టర్ల ఏర్పాటు, గడిచిన మూడు నెలల్లో ఆప్కో అమ్మకాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న సంక్రాంతి దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 60 శాతం డిస్కౌంట్ అమ్మకాలపై గుంటూరులోని చేనేత ఏడీ కార్యాలయ ఆవరణలోనూ, మంగళగిరిలోని యర్రబాలెంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. విజయవాడలోని ఆప్కో మెగా షో రూమ్ లో 50 శాతం డిస్కౌంట్ అమ్మకాలు చేయనున్నామన్నారు. ఈ నెల 29వ తేదీ నుంచి ప్రత్యేక డిస్కౌంట్ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని ఆప్కో షో రూమ్ ల్లో 40 శాతంపై డిస్కౌంట్ అమ్మకాలు సంక్రాంతి వరకూ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రానున్న సంక్రాంతి నేపథ్యంలో ఆప్కో షో రూమ్ ల్లో డిస్కౌంట్ అమ్మకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. తెలుగువారి పెద్ద పండుగను సంప్రదాయరీతిలో జరుపుకోవాలని, ఇంటిల్లపాది చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత కోరారు.

**రెండ్రోజుల్లోగా సహకార సంఘాల నుంచి కొనుగోళ్లు ..** మరో రెండ్రోజుల్లో రాష్ట్రంలో ఉన్న చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలు ప్రారంభించాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షో రూమ్ ల్లో వినియోగదారుల నుంచి డిమాండ్ ఉన్న వస్త్రాలను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. నిర్ణీత గడువును నిర్దేశించుకుని ఈ కొనుగోళ్లు ముగించాలన్నారు.

# వ్యాసరచన పోటీలో మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినికి ద్వితీయ స్థానం

**● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చేతుల మీదుగా బహుమతి అందుకున్న దేవిక**



**విజయవాడ(మైలవరం),డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** జాతీయ రైతు దినోత్సవం(కిసాన్ దివస్)సందర్భంగా విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో "రైతులు మరియు వ్యవసాయం"అనే అంశాలపై మంగళ వారం జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో మైలవరం డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బి.ఎస్సీ వృక్షశాస్త్ర విభాగం విద్యార్థిని మేకపోతుల దేవిక ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్ పురంశెట్టి రంగారావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చేతులమీదుగా విజేత దేవిక ప్రశంసా పత్రం మరియు జ్ఞాపిక అందుకున్నారు. కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.జె.రాముడు,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు మేకపోతుల దేవిక ను అభినందించారు.

# క్రైస్తవ సోదరులు ర్యాలీ



**తిరువూరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** తిరువూరు క్రిస్టమస్ పండుగ పుష్కరించుకొని క్రైస్తవ సోదరులు మెయిన్ రోడ్ లో క్రిస్టమస్ పాటలు పాడుతూ క్రీస్తు జననం గురించి వాక్యము ప్రకటిస్తూ ర్యాలీ నిర్వహించారు క్రీస్తు పుట్టుక ప్రపంచ శాంతికి నిర్వచనం క్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో అందరూ పయనించాలి ఏసుక్రీస్తు లో ఉన్న ప్రేమ శాంతి సమాధానం ఈరోజు ప్రపంచాన్ని నడిపిస్తుంది ప్రతి ఒక్కరు క్రిస్టమస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని క్రైస్తవ సోదరులు క్రిస్టమ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముందుకు సాగారు

# విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ..





**గన్నవరం, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం, గొల్లన పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహమునందు విద్యార్థులకు ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ లాల్ సాహెబ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో" మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని" మాట్లాడుతూ, డాక్టర్" పెద్దినేని శ్రావణి సుధ, డాక్టర్" ఎస్తేర్ పెడరసన్, అందించిన దుప్పట్లను, సయ్యద్ లాల్ సాహెబ్, ఐ.ఏ.ఏ.వి.ఓ. సారధ్యంలో" నేడు విద్యార్థులకు అందించడం, లాల్ సాహెబ్ సామాజి స్పృహ తో" ముఖ్యంగా చిన్నారులకు, విద్య, వసతులు వంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు, అనంతరం ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో" ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు, బొడ్డు పుల్లయ్య, బండి నాగ సాంబి రెడ్డి, పోస్టుమాస్టర్" పాలిత్య రామ్ దాస్, పాస్టర్ మోజెస్, పాస్టర్ అబ్రహం, హాస్టల్ వార్డెన్ దానియేలు, గుడ్డేటి తంబి, పలువురు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ అంబటి రాజు యాదవ్ ప్రమాణ స్వీకారం..

**● పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర బీసీ ఐక్యవేదిక భేరీ రాంచందర్ యాదవ్**



**వికారాబాద్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** పూడూరు మండలంలోని సిరిగాయపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన అంబటి రాజు యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా తెలంగాణా రాష్ట్ర బీసీ ఐక్యవేదిక భేరీ రాంచందర్ యాదవ్, అంబటి రాజు యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని భేరీ రాంచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీలు పెద్ద ఎత్తున అన్ని రంగాలో పాల్గొనాలని తెలిపారు. అదే విధంగా రాజకీయంగా మన బీసీ బిడ్డలు అయినటువంటి యాదవులు పెద్ద పెద్ద ఉన్నత స్థానాలలో నిలబడాలని కోరారు. యాదవులు, బీసీలు ఐక్యమై రాజ్యాధికారం కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిగాయపల్లి నూతన వార్డు మెంబర్లుగా ఎన్నికైన పెద్దిని నర్సింహులు యాదవ్, గంగ్యడ దాసు యాదవ్, గొర్ల రాఘవేందర్ యాదవ్, ఇటికెని నర్సింహులు యాదవ్ ని భేరీ రాంచందర్ యాదవ్ సన్మానించారు.

# లపరోస్కోపిక్ సర్జరీ శ్రేయస్కరం - డాక్టర్ యూ.శ్రీహర్ష

**విజయవాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఆధునిక వైద్య విజ్ఞానంలో లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స ఒక విప్లవాత్మకమైన మార్పు. చర్మం కోత చిన్నగా, నొప్పి తక్కువగా, వేగంగా కోలుకోవడం లాపరోస్కోపి శస్త్రచికిత్స ప్రత్యేకత" అని ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ డా?యం. శ్రీహర్ష పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్లో డా?సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని "లాపరోస్కోపిక్ సర్జరీ ప్రాముఖ్యత" అంశంపై సవివరంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కడుపుపై చిన్న చిన్న రంధ్రాలు చేసి, అందులో నుండి కెమెరా, ఇతర పరికారాలను ఉపయోగించి లాపరోస్కోపిక్ సర్జరీ నిర్వహిస్తారు అన్నారు. ఈ శస్త్ర చికిత్స నిర్వహణలో రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. శస్త్ర చికిత్స అనంతరం నొప్పి కూడా స్వల్పంగా ఉండటంతో రోగులు చాలా త్వరగా కోలుకోవడమే కాకుండా త్వరగా నడవగలగడం, సాధారణ జీవన విధానానికి త్వరగా చేరుకోవడం ఉంటుందన్నారు. ఈ లాపరోస్కోపిక్ సర్జరీని అపెండిసైటిస్, హెర్నియా, గాల్బ్లడర్ తొలగింపు, గైనకాలజీ సంబంధిత శస్త్ర చికిత్సలు, కొన్ని యూరాలజీ, జీర్ణ వ్యవస్థ సమస్యల చికిత్స విషయంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు ఇది మరింత ప్రయోజనకరమన్నారు. లాపరోస్కోపిక్ సర్జరీ వల్ల ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గడం, ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడం, శరీరంపై కోత మచ్చలు తక్కువగా ఉండటం వంటి అనేక లాభాలు ఉన్నాయన్నారు. కుటుంబ సభ్యులు, రోగిపై ఆర్థికభారం కూడా తగ్గుతుందన్నారు. శస్త్ర చికిత్స అవసరమైనప్పుడు రోగి లాపరోస్కోపిక్ సర్జరీకి తగునా కాదా అనే విషయంపై వైద్యుని సంప్రదించాలన్నారు. నేటి ఆధునిక కాలంలో లాపరోస్కోపిక్ సర్జరీ ఎంతో సురక్షితమైనదిగానూ, విశ్వసనీయమైనదిగానూ కొనసాగుతోందన్నారు. సదస్సులో పాల్గొన్న పలువురి ప్రశ్నలకు ఆయన సందేహ నివృత్తి చేసారు.




# విద్యాశాఖ అధికారులు నియంతృత్వ పోకడలు విడనాడాలి

**● ఉపాధ్యాయులు, విద్యార్థులూ మనుషులా..? మెషీన్ లా...? ● 100 రోజుల యాక్షన్ ప్లాన్ పేరుతో ఉపాధ్యాయులను విధిస్తే సహించబోము. ● కమిషనర్ మితిమీరిన జోక్యం, ఉపాధ్యాయుల,విద్యార్థుల వ్యక్తిగత స్వేచ్ఛ ను హరించడమే. ● విద్యాశాఖ మంత్రి తగు చర్యలు తీసుకోవాలి. ● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్**

**విజయవాడ, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ప్రతీ విషయంలోనూ విద్యా శాఖ కమిషనర్ మితిమీరి జోక్యం చేసుకుంటున్నారనీ ఉపాధ్యాయులను స్వేచ్ఛగా బోధన చేసుకొనివ్వకుండా ప్రతీరోజు ఏదో అంశంపై ఉపాధ్యాయులను టార్గెట్ చేస్తూ ఉంటే సహించబోమని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావులు ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ పేరుతో విద్యార్థులను ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడి గురి చేస్తున్నారని స్వేచ్ఛగా రాయాల్సిన పరీక్షలకు నానా హడావుడి చేస్తూ ఇదే మొదటి పరీక్షలు అన్నట్లుగా విపరీత ఒత్తిడికి గురి చేస్తున్నారని దీని ప్రభావంతో విద్యార్థులు పరీక్షలు అంటే భయపడే పరిస్థితి ఏర్పడుతున్నాయని కార్పొరేట్ విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సింది పోయి ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడం ఉపాధ్యాయులపై అధికారులపై దౌర్జన్య పూరిత అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ తీవ్ర ఒత్తిడి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు వరకు ఉపాధ్యాయుడు పాఠశాలలో ఉండి పరీక్ష పెట్టి మరుసటి రోజు ఉదయం 10 గం ల కల్లా పరీక్ష పేపర్లు మూల్యాంకనం చేయటం, ఆన్లైన్లో మార్కులు అప్లోడ్ చేయడం అంటే రాత్రిపూట కూడా పనిచేయాలి అని చెప్పడమేనని ఇది వ్యక్తి స్వేచ్ఛ ను హరించడమే అన్నారు. ఉపాధ్యాయుల కుటుంబం పై కూడా ఈ ప్రభావం ఉంటుందన్నారు. సంవత్సరంలో పూర్తి చేయాల్సిన సిలబస్ ను 6 నెలలులో హడావిడిగా పూర్తి చేపించి మరల వాటిని రివిజన్ మరియు రోజువారి పరీక్షలు పేరుతో ఒత్తిడి చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర నామమాత్రంగా మారిందని ఒకవేళ పదవ తరగతిలో సరైన ఫలితాలు రాకుంటే దీనికి బాధ్యత విద్యాశాఖ అధికారులదే అని పేర్కొన్నారు . పాఠశాలలో ప్రతిరోజు ఉపాధ్యాయుడు భయం భయంగా పాఠాలు చెప్పాల్సి వస్తుందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో స్థానిక పరిస్థితులు ,విద్యార్థుల అవగాహన స్థాయికి, అనుగుణంగా తన పాఠ్యప్రణాళికను మార్చుకునే స్వేచ్ఛ లేక ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారు అన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు వారి కిందిస్థాయి అధికారులకు సూచనలు చేయాల్సింది పోయి నేరుగా ఉపాధ్యాయులను టార్గెట్ చేస్తూ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. 117 G.O. లో ఉన్న లోపాల పై అనేక పోరాటాలు చేసినా ఆ జీవో లోని అంశాలు దాదాపు యధావిధిగా కొనసాగించడం ఉపాధ్యాయుల సంఖ్యను విపరీతంగా తగ్గించడంపై పాఠశాలలో ఆహ్లాద పూరిత వాతావరణం కోల్పోయిందన్నారు. సెక్షన్స్ సైజు పెరగటం ఉపాధ్యాయులపై పని భారం విపరీతంగా పెరగటంతో పాటు నిరంతరం ఏదో ఒక అంశాన్ని తీసుకొచ్చి ఉపాధ్యాయ వర్గాన్ని ఒత్తిడి గురి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఇలాంటి పోకడలను మానుకోకపోతే ఉపాధ్యాయ వర్గం నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్న అధికారుల తీరు పై విద్యాశాఖ మంత్రి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్కంద అపార్ట్మెంట్ లో ఘనంగా క్రిస్మస్ సంబరం





**గుడివాడ, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** పట్టణంలోని స్కంద అపార్ట్మెంట్ లో బిషప్.డాక్టర్. జి.శ్యాంబాబు అధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు క్రిస్మస్ కార్యక్రమంలో ఆర్చి బిషప్. డాక్టర్. పందు మద్దాల క్రిస్మస్ సందేశం అందించగా వారి కుమార్తె విక్టోరియా ఇంగ్లీషులో క్రిస్మస్ ప్రత్యేక సందేశమందిచగా బిషప్ డా.పందు మద్దాల తెలుగులో అనువదించారు.గ్రీస్మస్ గ్రీటింగ్స్ బి.మోజస్ పాల్ అందించారు.అనంతరం కొద్దిమందికి పాస్టర్.జి. శ్యాంబాబు దంపతులు దుప్పట్లు పంపిణీ చేసారు. సేవకులకు, చిన్నారులకు సేవకురాలు మేరి మద్దాల,వారి కుమార్తె విక్టోరియా క్రిస్మస్ బహుమతులు అందజేశారు.కార్యక్రమాన్ని యం.రామకృష్ణ, నాగమల్లేశ్వరావు ఆర్గనైజింగ్ చేయగా,గోదావరి కృష్ణా కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ వారితో కలిసి దైవ సేవకులు క్రిస్మస్ కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ సేవకులు,స్కంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.పాస్టర్స్ జి.యెహేజ్కేలు,సునీల్ కుమార్, మందా సువర్ణబాబు నేతల రవికుమార్,వి.శ్యామ్ మోజెస్,ఏలీషా,మఅనేకమంది సేవకులతో పాటు స్కంద కమిటీ మెంబర్స్ ఆళ్ళ చెన్న కేశవ రావు,పి.మధు,నాగేశ్వరరావు, జి.బోసు,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఐచ్ఛిక సెలవులు వినియోగంలో ఏకోపాధ్యాయులకు నష్టం జరగకుండా చూడాలి

**● పదవ తరగతి విద్యార్థులకు సకాలంలో స్టడీ మెటీరియల్ ఇవ్వాలి ● సాయంకాలపు అల్పాహారం కొరకు చర్యలు తీసుకోవాలి ● డాక్టర్ డి. శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు డెమొక్రటిక్ పిఆర్టియు విజ్ఞప్తి**

**విజయవాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా లో ఏకోపాధ్యాయులు ఐచ్చిక సెలవులు వినియోగించుకోవడానికి ఇటు వంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రత్యమ్నాయ ఏర్పాట్లు మండల విద్యాశాఖ అధికారులే ఏర్పాటు చేసుకోవాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను మంగళ వారం ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ ను వారి కార్యాలయం లో కలిసి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. డి.శ్రీను మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు విద్యాశాఖ పక్షాన అందజేసే స్ఫూర్తి మెటీరియల్ ని ముందుగానే ఇవ్వాలని అదే విధంగా సాయంత్రం పూట పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసే విధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడాలని కోరామన్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ సానుకూలంగా స్పందిస్తూ ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్ఫూర్తి స్టడీ మెటీరియల సాయం కాలపు అల్పాహారం సకాలంలో అన్ని ఇవ్వడానికి చర్యలు చేపట్టామని తెలియజేసినందుక డెమొక్రటిక్ పిఆర్టియు పక్షాన కృతజ్ఞతలు తెలియజేశామన్నారు.



# ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్‌కు ప్రత్యేక సాఫల్య పురస్కారం...

**గుడ్లవల్లేరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ (ఐపీఏ) గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్‌కు 2025సంవత్సరా నికి గాను ప్రత్యేక సాఫల్య పురస్కారం లభించింది. ఈ విషయాన్ని మంగళవారం గుడ్లవల్లేరు వి.వి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు విలేకరులకు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ పి.రవీశ, ఉపాధ్యక్షురాలు కె.పరిమళ స్వీకరించారన్నారు. ఈ పురస్కార ప్రదానోత్సవం గత శనివారం బెంగుళూరులో నిర్వహించిన ఐపీఏ అవార్డ్స్ ఫంక్షన్‌లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఆర్.ఎన్.గుప్తా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారని తెలిపారు. ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ ఈ ఏడాది కాలంలో నిర్వహించిన వత్తిపరమైన, అకడమిక్, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ ప్రత్యేక సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు కొనియాడారు. ఈ విజయం గుడ్లవల్లేరు శాఖ సభ్యుల సమిష్టి కషికి నిదర్శనమని హదయపూర్వకంగా అభినందించారు. ఈ పురస్కారం సంస్థకు, గుడ్లవల్లేరు ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పురస్కారం ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ సభ్యులందరి సహకారం వల్ల సాధ్యమైందని ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ పి.రవీశ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఫార్మసీ వత్తి అభివద్ధి, సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్కతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. పురస్కార గ్రహీతలకు ఈ సందర్భంగా అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# శ్రీకృష్ణ యాదవ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సారథి



**విజయవాడ, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** తాడిగడప తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్, నూజివీడు తెలుగుదేశం పార్టీ నాయకులు తలపంటి రాజశేఖర్ యాదవ్, శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ పల్లపోతు వెంకట నాగబాబు, గుంటకోడూరు సర్పంచ్ అంగడాల వీర్రాజు, యాదవ సంఘం జిల్లా మహిళా నాయకురాలు పిన్ని బోయిన నాగమణి, తలకొండ సత్యనారాయణ, తొడుసు శ్రీనివాసరావు, పారుపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు ఎంపికైన ఫుట్ బాల్ క్రీడా కారిణి టీ శ్రీ లక్ష్మీ యాదవ్ కు సత్కారం



**నర్సరావుపేట, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆడిన ఫుట్ బాల్ క్రీడాకారిని టి శ్రీ లక్ష్మి యాదవ్ ను కోటప్పకొండ ఆనందవల్లి యాదవ రాజుల సత్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి, అభినందించడం జరిగింది . భవిష్యత్తులో ఫుట్ బాల్ గేమ్ బాగా ఆడి నేషనల్ కి సెలెక్ట్ అయి మంచి పేరు తెచ్చుకోవాలని, కాలేజీ ఫస్ట్ వచ్చేలా చదవాలని వారు తాడి బోయిన శ్రీలక్ష్మిని అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటప్పకొండ యాదవ సత్రం పెద్దలు వేల్పుల కోటేశ్వరరావు యాదవ్, మాదాల సుబ్బారావు యాదవ్, అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందించి, సన్మానించడం జరిగింది

# గుడ్లవల్లేరులో వేంకటేశ్వరుని కల్యాణం...

**గుడ్లవల్లేరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి పంచాయన క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వరుని ఆలయంలోని స్వామివారికి మంగళవారం కల్యాణం చేపట్టారు. ఈ కల్యాణంలో మాదాసు నాగ వరప్రసాద్ దంపతులు పీటలపై కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. స్వామి వారికి శ్రవణా నక్షత్రం సందర్భంగా ఈ తిరు కళ్యాణ మహోత్సవం చేపట్టినట్లు వేద పండితులు పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారి కల్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.



# క్రిస్మస్ వేడుకలలో భాగంగా చలి కోటులు పంపిణీ



**విస్సన్నపేట,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జి ఆర్ యస్ ఫిల్లింగ్ స్టేషన్ సత్తుపల్లి రోడ్డులో సంస్థ అధినేత బి ఉషశ్రీ ఆధ్వర్యంలో బంకు ప్రథమ వార్షికోత్సవం మరియు క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఎమ్మార్వో కే కళ్యాణి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. మండలంలో జరిగిన తొలి క్రిస్మస్ వేడుకలలో భాగంగా కేకు పీస్ ను ప్రేమ ఆప్యాయతలతో బంకు అధినేత బి ఉషశ్రీ కి అందించారు. గౌరవపూర్వకంగా తిరిగి మరో పీస్ ను మండల తహసిల్దార్ కు ఉషశ్రీ పంచారు . అనంతరం ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండాలని దేవుని కృపా కటాక్ష వీక్షణాలు కలుగజేయాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. అందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆమె తెలియజేశారు. ఎండనక వాననక రేయి అనకా పగలనకా కష్టపడి పనిచేసే ట్రాక్టర్ డ్రైవర్లకు మరియు మహిళలకు స్వెటర్ లను అందించారు.

# గూడూరు మండల టీడీపీ అధ్యక్షునిగా గోపి నాగబాబు



**పెడన,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండల టీడీపీ అధ్యక్షునిగా గోపి వెంకట నాగేశ్వరావు( నాగబాబు) నియమితులయ్యారు. మండల పరిధిలోని ఆకుమర్రు గ్రామానికి చెందిన నాగబాబు ప్రస్తుతం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. అలాగే ఆ పార్టీ ఎస్సీ విభాగానికి సంబంధించి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులు కాగిత క ృష్ణపసాద్ సూచన మేరకు అధిష్టానం నాగబాబు పేరును ఖరారు చేసారు. రాజకీయంగా అన్ని విషయాల్లోనూ మంచి అవగాహన వున్న ఆయనకు మంచి వాగ్దాటిగా పేరు ఉంది. పలు బహిరంగ సభల్లో ఆయన స్పీచ్ అందరిని ఆకట్టుకునే విధంగా ఉండేది. నాగబాబు నియామకం పట్ల ప్రస్తుత అధ్యక్షుడు పోతన స్వామినాయుడు హర్షం ప్రకటించారు.

# ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడుగా ఛటర్జీ

**రాజమహేంద్రవరం,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాజమహేంద్రవరం తాలూకా యూనిట్ ఉపాధ్యక్షుడుగా డి.ఛటర్జీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈయన మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఏపీఎన్జీవోస్ యూనిట్ కు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఛటర్జీకి వైఎస్సార్ ప్రసాద్,ఎం.మధుసూదనరావు,ఎం.రాంబాబు, సతీష్ ఆనంద్ , సహోద్యోగులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# ఎడిటోరియల్

## వారమే గడువు.. జిల్లాల విభజన ఏమైంది..?

రాష్ట్రంలోని 26 జిల్లాల విభజనతో పాటు.. మండలాల సరిహద్దులను కూడా మార్చి.. కొత్తగా ఏర్పాటు చేయాలని కూటమి సర్కారు ప్రయత్నించింది. దీనికి సంబంధించి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో కమిటీని కూడా వేశారు. కొన్ని రోజులు హడావుడి నడిచింది. సీఎం చంద్రబాబు కూడా దీనిపై రెండు సార్లు సమీక్షించారు. కానీ, చిత్రంగా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. మదనపల్లె, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. బుల్లెట్ ప్రూఫ్ కారులో క్రికెటర్ రషీద్ ఖాన్ కానీ, ఆ తర్వాత ఏమైందో ఎవరికీ తెలియదు. ఇక, నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని కొన్ని గ్రామాలను మార్పు చేస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. సొంత పార్టీ నాయకులే వద్ద ని చెప్పారు. ఈ పరిణామాల తర్వాత.. ఈ వ్యవహారం మళ్లీ తెరమీదికి రాలేదు. ఇదిలావుంటే.. మరోవైపు గడువు ముగిసిపోతోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలో కుల గణన ప్రారంభం కానుంది. దీంతో డిసెంబరు 29 వరకు మాత్రమే జిల్లాలు, మండలాల సరిహద్దులు మార్చేందుకు అవకాశం ఉంటుంది. అయితే.. అధికారులు మాత్రం జిల్లాల విభజన ప్రక్రియ పూర్తయిందని.. దీనిపై సీఎం స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. కానీ.. ఇప్పటి వరకు సీఎంవో వర్గాలు కానీ.. ముఖ్యమంత్రి కానీ.. ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు స్పందించలేదు. మరి జిల్లాలు, మండలాల విభజన ఉన్నట్టుగా? లేదా? అనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుతం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసేందుకు ఇబ్బందులు లేవు. అదేవిధంగా మదనపల్లె డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. %ూశ్రీంశీ =ఝుం% - పాస్టర్లకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్... క్రిస్మస్ కానుక విడుదల! ఈ రెండు కాకుండా.. ఇతర జిల్లాలు, మండలాల విభజన అంశం మాత్రమే ఎటూ తేల్చడం లేదు. మరో వైపు పార్వతీపురం మన్యం జిల్లాను విడదీసి.. మరో జిల్లా ఏర్పాటు చేసే వ్యవహారం కూడా కొలిక్కి రాలేదు. శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని మండలాలను మార్చాలని టీడీపీ నాయకులు కోరారు. కానీ, ఇది కూడా వర్కవుట్ కావడం లేదు. వెరసి ఒకవైపు సమయం మించి పోతుండగా.. మరోవైపు, ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారంపై ఇప్పటిమౌనంగా ఉండడాన్ని బట్టి.. ఇప్పుడు వద్దులే అనుకున్నారా? లేక.. స్పందిస్తారా? అనేది చూడాలి.

## ఎబివిపి 44వ రాష్ట్ర మహాసభలు విజయవంతం

### ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 44వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 19,20,21 తేదీల్లో ఒంగోలు నగరంలో అట్టహాసంగా జరిగి విజయవంతం అయ్యాయని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి తెలిపారు. మంగళవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వెంకట గోపి మాట్లాడుతూ మొట్టమొదటిసారి ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరిగాయని మూడు రోజులు పాటు జరిగిన మహాసభల్లో 600 మంది ప్రతినిధులు హాజరవ్వాల్సి ఉండగా 487 మంది పాల్గొన్నారని తెలిపారు. మొదటిరోజు ఉద్ఘాటన కార్యక్రమానికి మాజీ భారతీయ ప్రధాన సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారని విశిష్ట అతిథి గా ఎబివిపి అఖిల భారత సహజ సంఘటన మంత్రి బాలకృష్ణ పాల్గొన్నారు. తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్నటువంటి పలు సమస్యలపై మూడు తీర్మానాలను ఆమోదించారని విద్యారంగ స్థితిపై విద్యారంగ తీర్మానం రాష్ట్రంలో ఉన్నటువంటి సామాజిక స్థితిగతులపై రాష్ట్ర స్థితి తీర్మానం మరియు రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాల పైన ఒక తీర్మానం ఆమోదం చేశామని తెలియజేశారు. రెండో రోజు ఒంగోలు నగరంలో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారని ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రవణ్ ఎబివిపి జాతీయ కార్యదర్శి పాల్గొని విశ్వవిద్యాలయాల్లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యారంగం దీనస్థితిలో ఉందని ప్రభుత్వం ఇప్పటికైనా విద్య ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా భావించి అభివృద్ధి చేయాలని సూచించారు. మూడవ రోజు జరిగిన యశ్వంత్ రావు కేల్కర్ యువ పురస్కార్ కార్యక్రమానికి ఒరిస్సా గవర్నర్ గౌరవనీయులు డాక్టర్ కంభంపాటి హరిబాబు పాల్గొని పురస్కారాన్ని మదనపల్లికి చెందిన వెల్ విషెస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ కి అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఎబివిపి నిర్వహిస్తున్న సీల్ కార్యక్రమాన్ని అభినందించారు. ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాలను భారతదేశంలో ఒకటిగా చేర్చడంలో ఎబివిపి యొక్క పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ప్రస్తుతం యువతను పట్టిపీడిస్తున్న రక్షణ నియంత్రణ కొరకు ఎబివిపి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ మూడు రోజులు జరిగిన చర్చల్లో ప్రతినిధులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు తెలియజేసారు. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్నటువంటి బోధన మరియు బోధనేతర సిబ్బంది యొక్క భర్తీ వెంటనే చేపట్టి విశ్వవిద్యాలయాల యొక్క అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ దుర్గారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, జై సాయి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నోటితో శుభములు



సతతమ్ము చెప్పాలి
మాటలతో మోసము
చేస్తారు వంచకులు
జాగ్రత్త అవసరము
లేకుంటే కష్టము
దుష్టులతో స్నేహము
ఎప్పుడైనా నష్టము
ఉండాలోయ్! దూరము
లేక బ్రతుకు ఘోరము
చూపిస్తారు నరకము
రాతి వంటి మనుషులు
కరుణార్ద్ర హృదయులు
భగవంతుని స్వరూపులు

-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు సెల్:9966 41458

# భారతీయ గణిత శిఖరం రామానుజన్



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)ప్రపంచస్థాయి గణిత శాస్త్రవేత్తలలో మొదటి స్థానంలో నిలిచి భారతీయ గణిత వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి శ్రీనివాస రామానుజన్ అని ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ ఎం.వి. కృష్ణారెడ్డి అన్నారు. కేబీఎన్ కళాశాలలో సోమవారం నిర్వహించిన గణిత శాస్త్ర దినోత్సవానికి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణితం తోడు లేనిదే మానవ వికాసం సాధ్యపడదు అన్నారు. ప్రాచీన భారతీయ గణితం మొదలు రిక్రియేషనల్ మ్యాథమెటిక్స్, గణిత బోధనోపకరణాలు, గణిత ప్రయోగాలతో కూడిన మ్యాథమెటిక్స్ ల్యాబ్ విద్యార్థులను గణిత విజ్ఞాన వేత్తలుగా తీర్చిదిద్దుతుందన్నారు. గణితశాస్త్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ గణిత విద్యావేత్త, మ్యాథమెటిక్స్ ల్యాబ్ రూపకర్త డాక్టర్ పి.సత్యనారాయణ శర్మ ను ఆయన ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులలో గణితం పట్ల భయాన్ని తొలగించటానికి, వారికి గణితం పట్ల పరిశోధన దృక్పథం ఏర్పరచటానికి ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ 150 కి పైగా నమూనాలు తమ ల్యాబ్ లో ఏర్పాటు చేశామన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మ్యాథ్స్ లెక్చరర్ ఎం. వెంకటేశ్వరరావును రామానుజన్ స్మారక పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, మ్యాథ్స్ ల్యాబ్ ఇన్చార్జి జి. సీతారత్నం, విభాగాధిపతి వనమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లోజాతీయ గణిత దినోత్సవ వేడుకలు



విజయవాడ పశ్చిమడిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భం గా స్థానిక వించిపేట లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ ఘనంగా జరిపినట్లు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగామాథ్స్ ఉపాధ్యాయులు పి సుధీర్ కుమార్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని. మాథ్స్ సబ్జెక్టు బాగా శ్రద్ద గా నేర్చుకుంటే భవిష్యత్ అద్భుతం గా మలుచుకోవచ్చని ఆయన విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా మరో గణిత ఉపాధ్యాయని శ్రీమతి కటారి జ్యోత్న మాట్లాడుతూ ప్రతివిద్యార్థి లెక్కలు సబ్జెక్టు అత్యంత ఉత్సహంగా నేర్చుకోవాలని,జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మాథ్స్ బాగా ప్రాక్టీస్ చెయ్యాలి అని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు క్విజ్, స్పీడ్ మాథ్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గణిత ఉపాధ్యాయులు పిసుధీర్ కుమార్ కు మరియు శ్రీమతి జ్యోత్స్న కు ఘనంగా సత్కరించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో బురాడ నాగమణి, షాలిని, ప్రసన్న, ఖమర్ జహాన్, జబినా తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పచ్చదనాన్ని పెంచుతున్నాం....

## ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాం

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) నగరంలో పచ్చదనాన్ని పెంచట ంతో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర అందాన్ని పెంచేందుకు మరియు కాలుష్యాన్ని తగ్గించే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంగళవారం ఉద్యానవన, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్ శాఖాధిపతులు, అధికారులు మరియు సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో బందర్ రోడ్ లో జరుగుతున్న సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని, ఉద్యానవన అధికారులు ఒకవైపు సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటేటప్పుడు రోడ్డుపైన మట్టిని వెంటనే పరిశుభ్రపరచాలని, ఇది కేవలం శాఖల సమన్వయంతోనే జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో ఎంజీ రోడ్డు లో గల సెంట్రల్ మీడియన్ లో సుందరీకరణ పనులు చేపట్టారని అందులో భాగంగా వివిధ రంగుల బోగన్ విల్లా మొక్కలను పెడుతున్నారని, బెంజ్ సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూమ్ వద్దున్న ఈ మీడియన్లో దాదాపు 550 వరకు రంగురంగుల బోగన్ బిల్లా పెట్టడం ద్వారా నగర అందాన్ని పెంచుతున్నామని తెలిపారు. మరోవైపు అయోధ్య నగర్ లో గల అల్లూరి సీతారామరాజు పార్క్, ఎల్ బి ఎస్ నగర్ లోని వికలాంగుల హాస్టల్ పార్క్, హనుమాన్ పేటలో చిత్తూరు విశ్వేశ్వరయ్య పార్క్, వెటర్నరీ కాలనీలో వెటర్నరీ కాలనీ పార్క్,



రామవరప్పాడు నుండి ఏలూరు రోడ్డు వెళ్లే దారిలో పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద సెంట్రల్ మీడియన్, రమేష్ హాస్పిటల్ వద్దగల నెల్సన్ మండేలా పార్క్, సితార నుండి గొల్లపూడి వెళ్ళు జంక్షన్, స్వాతి రోడ్డు, నందమూరి నగర్, కండ్రిక, నున్న, చిట్టినగర్ డివైడర్ మొదలగు ప్రాంతాలలో పచ్చదనం పెంచి కాలుష్యాన్ని తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నామని కమిషనర్ అన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పెంచే విధంగా కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణ అందించాలంటే ప్రధానంగా మొక్కలు పెంచడమే ప్రథమ లక్ష్యంగా తీసుకున్నామని తెలిపారు. మొక్కలను పెంచడమే కాకుండా వాటిని పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా ప్రతిరోజు మొక్కలకు నీరు పోయటం, నగరపాలక సంస్థ తయారుచేసిన ఎరువులు వేయడం ద్వారా మొక్కలను సంరక్షించుకుంటున్నామని అన్నారు. క్రమక్రమంగా నగరంలో పాడైపోయిన మొక్కలను తీసి హరితాన్ని పెంచి నగరాన్ని సుందరంగా ఆరోగ్యంగా చేస్తామని తెలిపారు.

# జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మహిళా పాడి రైతులకు సన్మానం



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం మహిళా పాడి రైతులను సన్మానించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మహిళా పాడి రైతులగు మంగళాపురం మహిళా సంఘ అధ్యక్షురాలు ఎస్. నాగేంద్రమ్మ ని, పాడి రైతులు కె. కనకదుర్గ ని, జె. భవాని ని, కె. నాగమణి లను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ చౌదరి చరణ్ సింగ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవం గా నిర్వహిస్తున్నామని, వారు రైతులను దేశ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా నిలిపిన నాయకులని. పంటలకు న్యాయమైన ధరలు, తక్కువ వడ్డీ రుణాలు, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేశారని తెలిపారు. రైతుల స్వాభిమానాన్ని కాపాడుతూ వ్యవసాయాన్ని దేశాభివృద్ధికి పునాదిగా నిలిపారని స్మరించారు.పాడి రంగంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, వారి నిరంతర కృషి వల్లే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. పాడి రైతులు సమితి అందిస్తున్న సాంకేతిక వనరులు మరియు పశు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకుని తమ ఆదాయాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి బోర్డ్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ మరియు సమితి అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ గౌతమ్ విద్యాసంస్థలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### రానున్న క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకుని మంగళవారం



విజయవాడ పశ్చిమడిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ గౌతమ్ విద్యా సంస్థలు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ గౌతమే విద్యాసంస్థల డైరెక్టరుఎన్ సూర్యారావుప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసెస్ జననం గురించి చెబుతూ క్రిస్మస్ ప్రాధాన్యత వివరించారు.పిల్లలు వివిధ



వేషధారణలు,ఆయన మహిమలు తెలియజేశారు. అనంతరం సాంస్కృ తిక కార్యక్రమాలు మరియు ఏసుప్రభువు జన్మించిన విధానాన్ని నాటక రూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం కేక్ కట్ చేసివిద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్తులసి, క్యాంపస్ ఇంచార్జ్ శ్రీదేవి, పూర్ణిమ, హరీషా, రాజశ్రీ, ఆషామరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లోజాతీయ గణిత దినోత్సవ వేడుకలు



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భం గా స్థానిక వించిపేట లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ ఘనంగా జరిపినట్లు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగామాథ్స్ ఉపాధ్యాయులు పి సుధీర్ కుమార్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని. మాథ్స్ సబ్జెక్టు బాగా శ్రద్ద గా నేర్చుకుంటే భవిష్యత్ అద్భుతం గా మలుచుకోవచ్చని ఆయన విద్యార్థు లకు వివరించారు.అదేవిధంగా మరో గణిత ఉపాధ్యాయని శ్రీమతి కటారి జ్యోత్న మాట్లాడుతూ ప్రతివిద్యార్థి లెక్కలు సబ్జెక్టు అత్యంత ఉత్సహంగా నేర్చుకోవాలని,జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మాథ్స్ బాగా ప్రాక్టీస్ చెయ్యాలి అని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు క్విజ్, స్పీడ్ మాథ్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గణిత ఉపాధ్యాయులు పిసుధీర్ కుమార్ కు మరియు శ్రీమతి జ్యోత్స్న కు ఘనంగా సత్కరించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో బురాడ నాగమణి, షాలిని, ప్రసన్న, ఖమర్ జహాన్, జబినా తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం బందర్ రోడ్డు, రమేష్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.బందర్ రోడ్డు, రమేష్ హాస్పిటల్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి భాగస్వాములు కావాలి

### సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి ఆ కళాశాల పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు రవీంద్రవర్మ పిలుపునిచ్చారు. పీఎస్ సీఎంఆర్ గ్రాండ్ రీయూనియన్ -2025 - హైదరాబాద్ చాప్టర్' పేరుతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నగరంలోని ఒక హోటల్లో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన రవీంద్రవర్మ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో వేలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పట్టభద్రులుగా బయటకు వచ్చి వివిధ రంగాల్లో స్థిరపడుతున్నారన్నారు. వారంతా తమ విద్యాసంస్థ అభివృద్ధిలో క్రియాశీలగా ఉండాలని సూచించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, చిట్టా అమర్సుధీర్ మాట్లాడుతూ కళాశాల దినదినప్రవర్ధమానమై అభివృద్ధి బాటలో ముందుకు సాగిపోతుందన్నారు. పూర్వ విద్యార్థులు తమతమ సహకారాన్ని అందించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ కళాశాల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు పొట్టి సురేంద్రకుమార్, సహాయ కార్యదర్శి గ్రంధి పవన్కుమార్, కోశాధికారి కాజా రాఘవయ్య, కమిటీ సభ్యులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ లక్ష్మి షా కు ఉరుసు మహోత్సవ ఆహ్వానం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):ఈ నెల 29 30 31 తేదీలలో జరిగే కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవ ఆహ్వానాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా కు అందజేశారు ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులు. ఉరుసు కమిటీ ఛైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో కలెక్టర్ ను ఇస్లాం సంప్రదాయ ప్రకారం సత్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, ఇబ్రహీంపట్నం మండల టిడిపి మైనార్టీ అధ్యక్షులు షేక్ జిలానీ, షేక్ బాషా ఉరుసు ఆర్గనైజర్ యూత్ కమిటీ అధ్యక్షులు షమ్స్ తబ్రేజ్ సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు అనుమతి మంజూరు చేసి ప్రోత్సహించాలి- జిల్లా కలెక్టరు.

**మచిలీపట్నం డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల, పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి వివిధ అంశాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ పాలసీ కింద పరిశ్రమలు నెలకొల్పేందుకు 1496 దరఖాస్తులు రాగా అందులో 1217 ఆమోదించారని ఒకటే తిరస్కరించారని, ఇంకనూ 278 దరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా తూనికలు కొలతల శాఖలో అత్యధికంగా 245 ఉన్నాయని, కాలుష్య నియంత్రణ మండలి లో 16, ఉన్నాయని, ఏపీఐఐసీలో 9 ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 2036 దరఖాస్తులు అందగా ఇప్పటివరకు 790 దరఖాస్తులకు ఆర్థిక సహాయం



మంజూరు చేశారని, మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ర్యాంపు కార్యశాలల పైన కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పీఎంఈజీపి పథకం కింద ఈ సంవత్సరం 162 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 43 యూనిట్లకు మాత్రమే బ్యాంకులు ఆర్థిక సహాయం మంజూరు చేయడం సరైనది కాదని స్పష్టం చేస్తూ ఇకనైనా వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో అంగీకార ఒప్పందాలు కుదిరిన 14 కంపెనీ కు సంబంధించి పరిశ్రమలను నెలకొల్పుటకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలి 23 ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలకు సంబంధించి 88.16 లక్షల రూపాయలను పెట్టుబడి రాయితీ, తిరిగి చెల్లింపు వడ్డీ రాయితీ, తిరిగి చెల్లింపు విద్యుత్తు రాయితీల కింద ప్రోత్సాహకాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంజూరు చేసింది.ఈ సమావేశంలో డిఐసి జిఎం ఆర్ వెంకటరావు డిఆర్డిఏ పిడి హరినాథ్ ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర బాబు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, ఎల్డీఎం రవీంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి విక్టర్ బాబు తూనికలు కొలతల తనిఖీ అధికారి ఈశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం వేడుకలు




**జగ్గయ్యపేట డిసెంబర్ 23 (వార్తప్రభ)** కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు నందు ఘనంగా జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని కృషి చేపట్టారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్. ఎం. రవి కిషోర్, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బి. వెంకటేశ్వర్లు,ఏం.రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, రైతుల అభ్యున్నత మరియు వ్యవసాయ కూలీల జీవనోపాధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జి రామ్ జి కార్యక్రమం యొక్క గురించి ఆవశ్యకత రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, గరికపాడు శాస్త్రవేత్త అయినటువంటి వ్యవసాయంలో చౌదరి చరణ్ సింగ్ చేసిన కృషి మరియు వివిధ సంస్కరణల గురించి రైతులకు వివరించారు. తదుపరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రబీ వివిధ పంటలో ఈ కాలంలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చౌదరి చరణ్ సింగ్ కి రైతులు మరియు పూలతతో నివాళులర్పించారు . చివరిగా ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ మండలాలలో ఆదర్శ రైతులు వ్యవసాయంలో వారు చేపట్టిన కృషికి సన్మానించడం జరిగింది.

**ఈనామ్ భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతిపత్రం**

**అందజేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట డిసెంబర్ 23 (వార ప్రభ)**రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా జగ్గయ్యపేట నియోజక వర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈనామ్ భూముల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు అమరావతి రాజధాని ప్రాంతం వెలగపూడిలోని సచివాలయంలో రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ (ఐఏఎస్) ని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనామ్ భూములకు సంబంధించిన రికార్డుల సమస్యలు, పట్టాల జారీ ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. రైతులకు న్యాయం జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ఈనామ్ భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ సానుకూలంగా స్పందించి విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## నోవా కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక నోవా ఫార్మసీ కళాశాలలో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో పాస్టర్ నెహమయ్య పాల్గొని క్రీస్తు సూచించిన సన్మార్గమును మానవజాతి ఏ విధంగా అనుసరించాలో ఉపదేశించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈవి నాగబాబు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అందరికీ ఆదర్శం అని, ఆయన మార్గంలో పయనిస్తూ సత్యం ధర్మం పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ లీడర్,రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్లా రామారావు,కొండపి మండల సీనియర్ నాయకులు మండవ మాలకొండయ్య ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు **వార్త ప్రభ. తాడేపల్లి**

## నైతిక విలువలతోనే యువత కు బంగారు భవిష్యత్.

**శాయన సంధ్య సన్మాన సభలో వక్తలు.**

**మచిలీపట్నం డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నైతిక విలువలతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు.శాయన వీరభద్రయ్య- వీర రాఘవమ్మ సేవా సమితి అధినేత రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీల రావు కుమార్తె శాయన సంధ్య( అమెరికా డెలాస్) సన్మాన కార్యక్రమం మంగళవారం ఉదయం మచిలీపట్నంలోని ఆర్కే కళాశాలలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే కళాశాల అధినేత డీసీఎంఎస్ చైర్మన్ జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ ఇతరులకు సాయం చేస్తే కలిగే సంతృప్తిని మించినది జీవితంలో మరేదీ లేదన్నారు. ఇతరులకు సాయం చేయాలనే తత్వం మనిషికి వున్న గుణాలలో అన్నిటికంటే గొప్ప గుణమన్నారు విద్యార్థులు చదువుతోపాటు సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు సన్మాన గ్రహీత శాయన సంధ్య మాట్లాడుతూ అన్నిటికంటే చదువు మనిషికి మంచి పవర్ లాంటిదన్నారు . చదువు అనే పవర్ వుంటే అది మనిషి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు .మంచి చదువు జీవితంలో రాణించడానికి అనుకున్నది సాధించడానికి దోహదపడుతుందన్నారు. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా చదువు అనే బ్యాగ్రౌండ్ ఉంటే వారి ఎదుగుదలను ఎవరు ఆపలేరన్నారు . విద్యార్థుల



దగ్గర ఎడ్యుకేషన్ అనే పవర్ ఉంటే వారికి మరే బ్యాగ్రౌండ్ అవసరం లేదన్నారు. ఎడ్యుకేషన్ బ్యాక్ గ్రౌండ్ ఒకటే మనిషి సక్రమంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు . అందుకనుగుణంగా విద్యార్థులు తమవ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి పుస్తకాలు చదవడం మంచి భావాలను అలవరచుకోవడం ద్వారా అది సాధ్యపడుతుందన్నారు. మీరంతా బాగా చదవాలని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా సంధ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాయన సుశీల రావు,సచాయ్ హెూటల్ అధినేత బండి సత్యనారాయణ, ఆర్కే కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు కె వి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి.

**ఆర్థిక సంస్కరణల పితామహుడు**

**మచిలీపట్నం డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బహుముఖ ప్రజ్ఞాశాలి, అపర చాణిక్యుడు అయిన మాజీ తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా మంగళవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ మెయిన్ రోడ్డు మున్సిపల్ ప్రధాన పార్కు ప్రక్కనగల ఆ మహనీయుని కాంస్య విగ్రహానికి విగ్రహ కమిటీ సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలను స్మరించుకొని ఆ మహనీయుని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. విదేశాల్లో తాకట్టు పెట్టిన మన దేశభంగారాన్ని తిరిగి తీసుకువచ్చి దేశ ఆర్థిక పరిపుష్టికి పునాదులు వేసిన మహనీయుడు మన ఏకైక తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు అన్నారు.ప్రముఖ వైద్యులు బృందావనం ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అప్పట్లో మైనార్టీ ప్రభుత్వాన్ని తన మేధస్సుతో ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పరిపాలించి దేశ ఆర్థిక పరిస్థితికి మెరుగులు దిద్దిన మహనీయుడు అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, స్వర్గీయ పీవీ నరసింహారావు విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రధాని పివి నరసింహారావు తన సొంత భూమి 1100 ఎకరాలు దేశంలోని పేద ప్రజలకు పంపిణీ చేసిన మహనీయుడు అన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగిన స్వర్గీయ పీవీ నరసింహారావు పరిపాలన దక్షతను నేటి రాజకీయ నాయకులు, యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



అన్నారు.వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్, బిజెపి సీనియర్ నాయకుడు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూప్రపంచ శిఖరాగ్ర మహాసభల్లో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఆనాడే బట్టబయలు చేసిన ఘనత స్వర్గీయ పీవీ నరసింహారావు దే నన్నారు. కాశ్మీర్ సమస్యపై లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడిగా అనుభవం ఉన్న వాజ్పేయి ను యు ఎన్ ఓ కు పంపించితన సొంత పార్టీ వారిని కాకుండా ప్రతిపక్ష పార్టీ వారిని పంపించి కాశ్మీరు సమస్యపై అనుభవం ఉన్న వాజ్పేయి ద్వారా పాకిస్తాన్ వాదాన్ని ఎండ కట్టే విధంగా ప్రతిపక్ష పార్టీని కూడా గౌరవించిన ఘనుడు స్వర్గీయ మన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, సూరిశెట్టి హరికృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, బొడ్డు నాగరాజు, ప్రముఖ న్యాయవాది, పుప్పాల ప్రసాద్, బ్రాహ్మణ సంఘం నాయకులు, ఎం. సుబ్రహ్మణ్యం,నిమ్మగడ్డ శ్రీధర్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, బావ తరంగణి ఎడిటర్, భవిష్య, ఆర్ వి ఎస్ మురళీధర్, లక్క వజ్జుల రామకృష్ణ, తంగిరాల మిధున వ్యాస్,గొర్తి శర్మ, కొండా ప్రసాద్ తదితరులతోపాటు విగ్రహ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోదావరి కృష్ణ కోపరేటివ్ భవిష్య 369 పథకం ప్రారంభోత్సవం.

**సొసైటీ చైర్మన్ మేడూరి వెంకట్రావు బ్రోచర్ ఆవిష్కరణ.**



**మచిలీపట్నం డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం భవిష్య369 గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ మచిలీపట్నం బ్రాంచ్ సామాన్య మధ్య తరగతి కుటుంబాల కు చెందిన చిన్న పిల్లలు వారి విద్య వివాహం తదితర భవిష్యత్తు అవసరాల కోసం గోదావరి కృష్ణ భవిష్య 369 పేరుతో పొదుపు పథకాలను ప్రారంభించినట్లు గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మేడూరి జీవన్ వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం పరాసు పేట సత్య కన్వెన్షన్ సెంటర్లో భవిష్య 369 పథకం బ్రోచర్ ను ఆవిష్కరించి పాత్రికేయులతో మాట్లాడారు. 1995 సహకార చట్టం ద్వారా ప్రారంభమైన గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇప్పటికి 23 శాఖల ద్వారా సుమారుగా 17,000 మంది పైగా ఖాతాదారులకు సేవలందిస్తుందని అన్నారు. ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించడంతోపాటు సామాన్య మధ్యతరగతి వర్గాలకు చెందిన చిరు వ్యాపారులకు అధిక వడ్డీల భారం నుంచి విముక్తి కల్పించి ఉజ్వల లోన్స్ ఇచ్చినట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్లో కాల్ మనీ వ్యాపారుల దగ్గర ఫైనాన్స్ వ్యాపారుల దగ్గర ఎక్కువ వడ్డీకి రుణం తీసుకునే బదులు షాప్ కీపర్స్ అందరూ గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ ఇస్తున్న ఉజ్వల లోన్ వల్ల ఎంతో ఆర్థిక ప్రయోజనం పొందుతునామన్న సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు . వారి వ్యాపార నిర్వహణకు అనుగుణంగా గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ సిబ్బంది ప్రతిరోజూ వారి వద్దకు వెళ్లి లోన్ బకాయిల వసూలు చేస్తారని చెప్పారు. నారీ సంకల్ప్ గ్రూపు రుణాలు జారీ ప్రక్రియలో భాగంగా 3000 మంది పైగా మహిళలు రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లిస్తున్నారన్నారు. వచ్చే ఆరు నెలల్లో అల్పాదాయ కుటుంబాలకు చెందిన చిన్నారులు ప్రాథమిక విద్యకు సంబంధించి అవసరమైన పొదుపు పథకాల ప్రారంభానికి సర్వే జరుపుతున్నట్లు చెప్పారు. భవిష్య 369 పథకంలో చిన్నారుల పేరుమీద లక్ష రూపాయల డిపాజిట్ చేస్తే మూడేళ్ల కాలానికి 1,43, 029 రూపాయలు ఆరేళ్ల కాలానికి 2,00,041 రూపాయలు, తొమ్మిది సంవత్సరాల కాలానికి 3,00,165 రూపాయలు వడ్డీతో చెల్లిస్తున్నట్లు చెప్పారు. కోపరేటివ్ సొసైటీలో ఖాతాదారుల సొమ్ము భద్రతకు సంబంధించిన అంశాలపై పాత్రికేయులు ప్రశ్నించగా ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించడంతోపాటు ఆ నిధులను చిన్నచిన్న మొత్తాలుగా షాప్ కీపర్స్ రుణాలు, బంగారు నగల హామీ రుణాలు ఇచ్చే కోఆపరేటివ్ సొసైటీలు డిపాజిటర్ల సొమ్ముకు జవాబు దారిగా ఉంటాయన్నారు. 2019లో ప్రారంభించిన గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ 2025 మార్చి తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి లాభాల్లోకి పైనించినట్లు చెప్పారు. గోదావరి కృష్ణ కోపరేటివ్ సొసైటీలో షేర్ హెూల్డర్లకు లాభాలను అనుసరించి డివిడెండ్ చెల్లిస్తున్నామన్నారు. గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ, రీజనల్ హెడ్ శివరామకృష్ణ మచిలీపట్నం శాఖ మేనేజర్, క్లస్టర్ హెడ్ వి ఎస్ ఆర్ ఆంజనేయులు, చల్లపల్లి శాఖ మేనేజర్ బుద్దు కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు .

## రైతు అవగాహన సదస్సుకు పోటెత్తిన రైతన్నలు




**విస్సన్నపేట డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ%శీ% సందర్భంగా రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిమంది రైతులు పోటెత్తిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ ఎస్ వి ఎన్ నివృత రావు, గౌరవ అతిథులుగా లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, లయన్ సిజెడబ్ల్యూకే బాబు పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి నూజివీడు మామిడి పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ బి కనకమహాలక్ష్మి, పెద్ద వేకి హార్టికల్చర్ ఆయిల్ ఫామ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామచంద్రుడు, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ మొక్కజొన్న మరియు వరి శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవి కిషోర్, సహాయ వ్యవసాయ సంచాలకురాలు తదితరులు మామిడి ఆయిల్ ఫామ్ మొక్కజొన్న వరి సాగులో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు చీడపీడలు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సుకు రైతులందరూ హాజరై అవగాహన పొందారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట అధ్యక్షురాలు రాయల అరుణ కుమారి, కార్యదర్శి తుమ్మూరు జగన్మోహనరెడ్డి, కోశాధికారి బి రవికుమార్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ లయన్ జువా అప్పారావు, ధమాలపాటి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నిబోయిన చిట్టిబాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన రెడ్డిగూడెం టీడీపీ నాయకులు



**రెడ్డిగూడెం డిసెంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి),**ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన నాయకులు చిన్నిబోయిన.చిట్టి బాబు ని రెడ్డిగూడెం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు. పార్టీ పట్ల నిబద్ధత,క్రమశిక్షణ,కార్యకర్తల పట్ల ఉన్న ప్రేమ చిట్టిబాబు ని ఈ స్థాయికి తీసుకొచ్చాయనీ,గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారనీ,జిల్లా రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూర్చేలా పనిచేస్తారనీ,ఆయన సేవలు ప్రజలకు,పార్టీకి చిరకాలం మార్గదర్శకంగా నిలవాలని వారు ఆకాంక్షించినారు.ఈ కార్యక్రమం లో రెడ్డిగూడెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానలపాటి.వేణుగోపాల రెడ్డి,ఎన్టీఆర్ జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులుపైడిమర్ల.కిరణ్ కుమార్ రెడ్డి ముచ్చనపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ. రాజా గోదా,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ లో ఘనంగా క్రిస్టమస్ (సెమీ క్రిస్మస్) వేడుకలు



**జగ్గయ్యపేట డిసెంబర్ 23 (వార్తప్రభ)**పట్టణం లోని విజ్ఞాన్ హై స్కూల్ నందు సెమి క్రిస్టమస్ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా జరిగినాయి. ముఖ్య అతిధి గా స్థానిక కాకాని నగర్ ఎల్ ఈ ఎఫ్ చర్చి పాస్టర్ కే. శ్యాంసన్ హాజరైనారు . దైవజనులు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ యేసు తనను తాను తగ్గించుకొని మానవ రూపంలో జన్మించి, లోక రక్షణ కోసం మనుషుల పాపములను క్షమించినది తెలియజెప్పారు . యేసు ప్రేమ, దయ , కరుణ కు ప్రతిరూపమని, యేసు చూపిన జీవిత విధానాన్ని అవలంబిస్తూ జీవితం సాగించినపుడే మనం క్రైస్తవులుగా పిలవబడతామని , ఎదుటి వారిని ప్రేమించటమే క్రైస్తవత్వం అని , ప్రపంచం యావత్తు ఘనంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని చెప్పారు. కార్యక్రమంలో వైస్సార్సీపి జగ్గయ్యపేట ఇన్చార్జ్ మరియు స్కూల్ సెక్రటరీ తన్నీరు నాగేశ్వరరావ్ పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో అన్ని మతాల పండుగలకు సమాన ప్రాధాన్యమిస్తూ వేడుకలు నిర్వహిస్తామని, ప్రపంచంలో అందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, ఈ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మరియ మాత , క్రిస్మస్ తాతలు, దేవదూతలు , గొర్రెల కాపరులు వేషదారణలు, క్రైస్తవ భక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలెక్స్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బి.జె.పి ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు గా కొల్లి నాగేశ్వరరావు

**అడ్డూరి శ్రీరామ్ చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న కొల్లి నాగేశ్వరరావు**



**విజయవాడ(జి.కొండూరు) డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు గా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లి నాగేశ్వరరావు నియమితు లయ్యారు.కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అభీష్టం మేరకు బి జె పి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్ మాధవ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయం లో మంగళవారం నియామక పత్రాన్ని అందజేశా రు.సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కొల్లి నాగేశ్వరరావు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసారు.పదవీ విరమణ తరువాత కూడా అనేక విద్య సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు ప్రతిష్టలు గడించారు.

**రైతులకు అండగా ఉంటా:కొల్లి నాగేశ్వరరావు** ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా తన కార్యవ్యం నిర్వహిస్తానని, రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి అండగా నిలుస్తానని కొల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గాన్ని నియమించుకుని కార్యక్రమా లను రూపొందించుకుంటామని తెలిపారు.పార్టీ అధ్యక్షులు మరియు కార్యవర్గ సహకారంతో బి.జె.పి.బలోపేతానికి శక్తివంచన లేకుండ కృషి చేస్తానని తెలియజేశారు.ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొల్లి నాగేశ్వరరావు కి పలువురు పార్టీ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

## యల్.బి.ఆర్.సి.ఈ నూతన సంవత్సర క్యాలెండర్- 2026 ఆవిష్కరణ



మైలవరం. డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్-2026 ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కో ఫౌండర్ అండ్ హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి,కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి, ఆఫీస్ మేనేజర్ కె.వి.సాంబశివరావు , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి




తిరువూరు, డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు అధ్యక్షతన మన దేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన రాజకీయ చాణిక్యుడు, ఆర్థిక సరళీకరణ పితామహుడు,బహుభాషా కోవిదుడు స్వర్గీయ పి.వి. నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఈ దేశానికి చేసిన సేవలను గూర్చి కీర్తిస్తూ ఘన నివాళులు అర్పించడం జరిగినది. అదేవిధంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి ఇరువురు ఈ దేశానికి చేసిన సేవలను గూర్చి కొనియాడినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీవన్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్, బి.సి.సెల్ రాష్ట్ర నాయకులు గంజాయి కృష్ణమోహన్, తిరువూరు మండల బి.సి.సెల్ అధ్యక్షులు పర్వతం రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ ఇంచార్జ్ చిన్నంశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంధం శ్రీనివాసరావు,బుజ్జి తదితరులు పాల్గొనినారు.

## కరక రాజబాబు చే ఆలపించబడిన లలిత సంగీత పాటలు రికార్డ్

### కరక రాజబాబును అభినందించిన ఆకాశవాణి అధికారులు, ఇతరులు .






విజయవాడ, డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) : ఆకాశవాణి , విశాఖపట్నం కేంద్రంలో లలిత సంగీత శాఖాధికారి ధనువాడ ధర్మారావు ఆధ్వర్యంలో ప్రముఖ కిబోర్డ్ ప్లేయర్ మనోహర్ ప్రసాద్,ప్రముఖ తబలా విద్వాంసులు ధనుంజరావు వాయిద్య సహకారం తో ఆకాశవాణి గాయకులు కరక రాజుబాబుచే ఆలపించబడిన లలిత సంగీత గీతాలు రికార్డు చేశారు.వీటిలో డా.హరే రామ్మూర్తి రచించిన "ఎందుకో నా హృదయం..","ఈ వసంత వేళలో...గీతాలతో పాటు" శేషుబాబు ఆచారి రచించిన "నీలి మేఘాంగ న"లలిత గీతాలు మనోహరంగా గానం చేసిన గీతాలకు పరవశించిన గాయకులు రాజుబాబును ఆకాశవాణి లలిత సంగీత విభాగాధిపతి ధర్మారావు,శ్రీదేవి, రాజు ,వాయిద్య కళాకారులు అభినందించారు .ఈ గీతాలు 2026 జనవరి 6 న సాయంత్రం 6.30 గం.లకు సెల్ ఫోన్లో "న్యూస్ ఆన్ ఎయిర్ " యాప్ లో ప్రసారం కానున్నాయి.

## ఎంపీపీస్ మెయిన్ పాఠశాలల్లో ఘనంగా క్రీస్మస్ వేడుకలు



పెనుగంచిప్రోలు, డిశంబర్ 23( వార్త ప్రభ ) సంయుక్తంగా ఎస్.కె రజియా బేగం సౌజన్యంతో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాటలతో అలరించారు. మరియు ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల ఎంఈఓ 2, డి రవీంద్ర విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు. పెనుగంచిప్రోలు మండల వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, పి ఏ సి ఎస్ చైర్మన్ ఉమ్మి నేని పుల్లారావు, నీటి సంఘం సభ్యులు గుత్తా హనుమంతరావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి లింగయ్య , ఎం సుబ్రహ్మణ్యస్వామి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో పిట్టలంక వాసి మృతి



కోడూరు, డిసెంబర్23(వార్తా ప్రభ) :రోడ్డు ప్రమాదంలో పిట్టలంక వాసి మృతి చెందిన సంఘటన చల్లపల్లి మండలం మాజేరు 216 జాతీయ రహదారి పై చోటుచేసుకుంది.ఈ ఘటనలో కోడూరు మండలం పిట్టలంక గ్రామానికి చెందిన సిరివెళ్ల భాగ్యరాజు మృతి చెందగా, అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామానికి చెందిన చేన్ను రాఘవ తీవ్ర గాయాల పాలయ్యాడు.

## ప్రమాదంలో చేతులు కోల్పోయిన మహిళకు మంత్రి సుభాష్ రూ. 20 వేలు సాయం



ఏలూరు, డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి): రైలు ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి మరోసారి మా నవ త్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి ఏలూరు సుంకరవారి తోటకు చెందిన కోన లక్ష్మి అనే మహిళ ప్రమాదవశాత్తు రెండు చేతులు కోల్పోయిన దయనీయ పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురాగా మానవత్వంతో స్పందించిన మంత్రి తక్షణ సహాయంగా రూ.20 వేలు చెక్కు అందించారు. కష్టకాలంలో సహాయం చేసిన మంత్రి సుభాష్ మంచితనానికి లక్ష్మీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపట్నం ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో పిసిబి తనిఖీలు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి): ఇబ్రహీంపట్నం ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్, జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసాల్లో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు ముమ్మరంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 5వ తేదీన ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దాడులు చేయడం సంచలనం కలిగించింది. ఇబ్రహీంపట్నం ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్ వద్ద ఉన్న రూ.74600 నగదును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే! రెండు రోజుల పాటు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలించారు. తాజాగా భవానీపురంలోని ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ ఇంటిలో, కొండపల్లి ఆర్ సీఎం కాలనీలోని జూనియర్ అసిస్టెంట్ దివ్య ఇంటిలో సోదాలు చేపట్టారు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు సోదాలు కొనసాగాయి. ఇందులో కీలక పత్రాలేవీ లభించలేదని సమాచారం. సోదాలు ఇంకా పూర్తవలేదని, కూలంకుషంగా పరిశీలిస్తున్నామని ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు తెలిపారు. అయితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలాంటి సోదాలు జరగలేదు.

**నూతన సబ్ రిజిస్ట్రార్ గా శ్రీనివాస రావు** ఏసీబీ సోదాల నేపథ్యంలో




ఇబ్రహీంపట్నం నూతన సబ్ రిజిస్ట్రార్ గా డి.శ్రీనివాసరావును ఉన్నతాధికారులు నియమించారు. ఆయన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జూనియర్ అసిస్టెంట్ గా సాయి రాజును నియమించారు. వీరిద్దరూ విజయవాడ గాంధీ నగర్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వచ్చినట్లు సమాచారం.

## చల్లపల్లి వివేకానంద కాలేజిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.

చల్లపల్లి: అవనిగడ్డ: డిసెంబర్ 23(వార్తాప్రభ ప్రతినిధి) శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ మరియు విజయ జూనియర్ కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియావిలేజ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సురేష్ బాబు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ అందరితో ప్రేమగా ఉంటూ దయ జాలి కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అని అదే దేవుని రాజ్యమని తెలియచేశారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో దయ జాలి కలిగి ఉండి అందరితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రిస్మస్ తాత వేషధారణ విద్యార్థులను అలరించాయి.ఈ సందరరేగా ముఖ్య అతిథిగా హాజరైన ఐవిఎం ట్రస్ట్ అధినేత వేములపల్లి సురేష్ బాబు క్రిస్మస్ కేక్ కట్ చేసి పంపిణీ



చేశారు. కళాశాలల సెక్రటరీ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ , విజయ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రహీం ,అధ్యాపక బృందంక్రిస్మస్ సందేశం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కాకినాడలో ఆర్ ఎస్.బ్రదర్స్ నూతన షోరూమ్ ప్రారంభం

### సందడి చేసిన నిధి అగర్వాల్

కాకినాడ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆర్ ఎస్ బ్రదర్స్ సరికొత్త షోరూమ్‌కు శుభారంభం చేయడం ద్వారా ఆర్.ఎస్. బ్రదర్స్ మరో మైలురాయిని చేరుకొంది. దక్షిణ భారతదేశంలోని షాపింగ్ ప్రియుల వినూత్న స్వప్నాన్ని ఇది సాకారం చేస్తోంది. దార్శనికులైన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత సత్యనారాయణచే నెలకొల్పబడిన ఈ సంస్థ విజయవంతంగా ముందుకు దూసుకుపోతోంది. సంప్రదాయాన్ని, అధునాతన ఫ్యాషన్లను కలగలిపి అందరి అభిరుచులను ప్రతిబింబిస్తూ,అన్ని తరాలవారి ఆదరాభిమానాలనూ, విశ్వసనీయతనూ చూరగొంటోంది. అందుబాటు ధరలలో అందానికి అందం, నాణ్యతకు నాణ్యత కలిగిన వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని ఆర్.ఎస్.బ్రదర్స్ అందిస్తోంది.ఈ సందర్భంగా వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) ఎమ్మెల్యే, కాకినాడ సిటి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆర్.ఎస్. బ్రదర్స్ షోరూమ్ అధినేతలను అభినందించారు. ప్రముఖ నటి కుమారి నిధి అగర్వాల్ ప్రముఖ అతిథిగా విచ్చేసిన ఈ శుభారంభ కార్యక్రమాన్ని కాకినాడలోని వస్త్ర ప్రియులు అత్యంత ఉత్సాహంగా వీక్షించారు.ఆర్.ఎస్. బ్రదర్స్ వారి కనువిందైన కాకినాడ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉంది. పెళ్లి, పుట్టినరోజు, పండుగలు వంటి అన్ని రకాల వేడుకలకు అచ్చంగా సరితూగే వస్త్ర విశేషాలు కాకినాడ వాసుల కోసం ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఈ షోరూమ్‌లో అడుగుపెట్టి పండగ వాతావరణాన్ని కలకాలం మీతో కొనసాగేలా చేసుకోండి అంటూ నిధి అగర్వాల్ కాకినాడ వాసులకు స్వాగతం పలికారు.ఆర్.ఎస్.బి రిటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,ఈ షోరూమ్ కాకినాడ, పరిసర ప్రాంతాలకు చెందిన అన్నితరాల కస్టమర్ల పట్ల తమ అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. చైర్‌పర్సన్, హోల్-టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, తాము నెలకొల్పే ప్రతీ కొత్త షోరూమ్



పండుగలను, వివాహాది వేడుకలను వినియోగదారుల ముంగిట్లో ఆవిష్కరిస్తాయనిబి అన్నారు.మేనేజింగ్ డైరెక్టర్ సీర్ణరాజమౌళి మాట్లాడుతూ- భారతదేశవ్యాప్తంగా విస్తరించిన కనువిందైన కలెక్షన్లు తమ కాకినాడ షోరూమ్‌లో అందుబాటులో ఉన్నాయి. నూతన వధూవరుల అలంకరణ వస్త్రాలు మొదలుకుని, అన్ని శుభకార్యాలకు అచ్చంగా సరిపోయే కలెక్షన్ల కోసం కాకినాడ వాసులు మా సరికొత్త షోరూమ్‌కి విచ్చేయండి అన్నారు.హోల్-టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు మాట్లాడుతూ- బిధరలోనూ, నాణ్యతలోనూ, అన్ని తరాల అభిరుచుల్లోనూ ఆర్.ఎస్.బ్రదర్స్ వస్త్ర వైవిధ్యం సాటిలేనిది అన్నారు.కాకినాడ ఆర్.ఎస్. బ్రదర్స్‌లో ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్- ఇలా ఏది తీసుకున్నా అన్నిటా ప్రత్యేకత కనిపిస్తుంది. అందాలు చిందే కంచి పట్టుచీరెలు మొదలుకుని, ఇతర శారీలు,లెహంగాలు, కుర్తాలు, పైజమాల వరకు,పండగ దుస్తుల నుంచి విలాసవంతమైన వెస్టర్న్ డ్రెస్ వరకు మీరు కోరినవన్నీ ఒకేచోట లభించే ఏకైక షోరూమ్ అని నిర్వాహకులు తెలిపారు

## గూడూరు మండల టీడీపీ అధ్యక్షునిగా గోపి నాగబాబు



పెడన డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) పెడన నియోజకవర్గం గూడూరు మండల టీడీపీ అధ్యక్షునిగా గోపి వెంకట నాగేశ్వరావు( నాగబాబు) నియమితులయ్యారు. మండల పరిధిలోని ఆకుమర్రు గ్రామానికి చెందిన నాగబాబు ప్రస్తుతం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. అలాగే ఆ పార్టీ ఎస్సీ విభాగానికి సంబంధించి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులు కాగిత కృష?ప్రసాద్ సూచన మేరకు అధిష్టానం నాగబాబు పేరును ఖరారు చేసారు. రాజకీయంగా అన్ని విషయాల్లోనూ మంచి అవగాహన వున్న ఆయనకు మంచి వాగ్దాటిగా పేరు ఉంది. పలు బహిరంగ సభల్లో ఆయన స్పీచ్ అందరిని ఆకట్టుకునే విధంగా ఉండేది. నాగబాబు నియామకం పట్ల ప్రస్తుత అధ్యక్షుడు పోతన స్వామినాయుడు హర్షం ప్రకటించారు.

## గుండె జబ్బుతో బాధపడుతున్న వ్యక్తికి 5,000, ఆర్థిక సహాయం



హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 23( వార్తాప్రభ)మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ వైద్యాని కి ఆర్థిక సహకారం అందించారు .అప్పనవీడు హస్తవ్యులు మారిపో గుల పిచ్చయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి మందులు కొనుగోలు నిమిత్తం మంగళవారం ఏలూరు రోడ్ లోని మానవత స్వఛరేద సేవా సంస్థ కార్యాలయంలో 5,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వఛరేద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వర రావు, బాణాల నరసింహారావు ,వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు, నారగాని కొండలరావు, మరీదు వెంకటస్వామి, జన్యావుల సత్యన్నారాయణ, గంటా సత్యన్నారాయణ, గంటా ఇందిరాదేవి, పాబోలు గణేష్ బాబు, సుబ్బాచారి, చక్కా సుబ్బారావు, బెజవాడ శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గోపికా గీతం (తిరుప్పావై)



### ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం
### పాశురం - 8

కీళ్వానం వెళ్ళెన్ఱు ఎరుమై శిఱువీడు,
మేయ్?వాన్ పరందన కాణ్ మిక్కుళ్ళ పిళ్ళైగళుం,
పోవాన్ పోగిన్ఱారై ప్పోగామల్ కాత్తు,
ఉన్నైక్కూవువాన్ వందు నిన్ఱోం, కోదుగలముడైయ
పావాయ్ ఎళుందిరాయ్ పాడిప్పఱై కొండు,
మావాయ్ పిళందానై మల్లరై మాట్టియ,
దేవాదిదేవనై శెన్ఱు నాం శేవిత్తాల్,
ఆవావెన్ఱారాయ్ందరుళేలోరెంబావాయ్ 8

వివరణ: ఉషోదయ వర్ణన – కృష్ణానుగ్రహం

ఈ పాశురంలో ఆండాళ్ తల్లి, కృష్ణుని పట్ల అమితమైన ప్రేమ, కుతూహలం (కోదుకలముడైయ) కలిగి ఉండి కూడా, ఇంకా నిద్రపోతున్న ఒక గొల్లభామను మేల్కొలుపుతున్నారు.

**1. తెల్లవారిన తూర్పు దిక్కు:**"ఓ గోపికా! తూర్పు దిక్కు తెల్లవారింది (కీళ్ వానమ్ వెళ్ళెన్ఱు). పశువులు (ఎనుములు) పచ్చిక బయళ్ళలో నిండుగా ఉన్న మంచును మేస్తూ, స్వల్ప విహారానికి (శిఱువీడు) బయలుదేరాయి. అంటే, పశువులు కూడా నిద్రలేచి తమ పనిలో నిమగ్నమయ్యాయి."

**2. సఖుల నిరీక్షణ:**"వ్రతానికి వెళ్లే మిగిలిన గొల్లభామలందరూ బయలుదేరారు. కానీ, నీవు లేకుండా వెళ్లడం ఇష్టం లేక, వెళుతున్న వారందరినీ ఆపి (పోగామల్ కాత్తు), నిన్ను పిలవడానికి మేమందరం నీ గుమ్మం ముందు వచ్చి నిలబడ్డాము. ఓ ఉత్సాహవంతురాలైన గోపికా! ఇకనైనా నిద్రలే."

**3. రాక్షస సంహారం – కృష్ణ లీల:**మనం ఎవరిని కీర్తించడానికి వెళు న్నామో తెలుసా?లి కేశి వధ: గుర్రపు రూపంలో వచ్చి చంపజూసిన 'కేశి' అనే రాక్షసుని నోటిని చీల్చి సంహరించినవాడు.లి మల్లయుద్ధం: కంసుని సభలో చాణూర, ముష్టికాది మల్లురను మట్టికరిపించిన మహావీరుడు.

**4. దేవాదిదేవుని కరుణ (ఫలశ్రుతి):**అటువంటి దేవాదిదేవుని సన్నిధికి మనం స్వయంగా వెళ్లి (శెన్ఱు), ఆయన పాదాలకు నమస్కరించి (శేవిత్తాల్)... "అయ్యో! ఇన్నాళ్లు నా సేవకు దూరమయ్యారా!" అని ఆ స్వామి మనపై జాలిపడి (ఆవా వెన్ఱు), మనల్ని తప్పక కరుణిస్తాడు.

**సందేశం – ఆధ్యాత్మిక జాగృతి**

**ఈ పాశురం మనకు ముఖ్యమైన ఆధ్యాత్మిక సత్యాన్ని బోధిస్తుంది:**

**సామూహిక భక్తి:** భగవంతుని ఒంటరిగా కాకుండా, భక్తులందరితో కలిసి (సత్సంగం) ఆరాధించడం వల్ల ఆయన త్వరగా అనుగ్రహిస్తాడు. అందుకే గొల్లభామలందరూ తమ స్నేహితురాలి కోసం వేచి ఉన్నారు. **అహంకార రాహిత్యం:** మనం ఆయన దగ్గరకు వెళ్లి "నీవే దిక్కు" అని శరణాగతి చేస్తే, ఆయన మన తప్పులను ఎంచకుండా, జాలితో ఆదరిస్తాడు.పిలుపు: "ఓ గొల్లభామలారా! రండి, ఆలస్యం చేయకండి. మనమందరం కలిసి ఆ గోపాలుని మహిమలను కీర్తిస్తూ, పరమానందాన్ని అనుభవిద్దాం."

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత: వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## మాదల నరసింహారావు మృతి

### నివాళులు అర్పించిన వై సి పి నేత తన్నీరు



పెనుగంచిప్రోలు, డిశంబర్ 23(వార్త ప్రభ ) జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మం1డలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మాదల జ్వాల నరసింహారావు మరణించిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాపం తెలిపిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.వారితో పాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు పొన్నం వెంకటేశ్వరరావు గ్రామ, సర్పంచ్ కూచి నరసయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు కునుగుంట్ల శ్రీనివాసరావు, కె కోటేశ్వరరావు, మాదల ఉగ్ర నరసింహారావు, కె శివ తదితరులు నివాళులర్పించారు.....

## అధ్వానంగా రోడ్డు - విరిగిన బస్సు బెడ్డు



చేజర్ల డిసెంబర్ 23 (వార్తాప్రభ) మండలంలోని ఆదురుపల్లి వద్ద పెంచలకోన వెళ్లే మార్గంలో పెంచలకోన నుంచి నెల్లూరు వెళ్తున్న పెంచలకోన బస్సు రోడ్డుపై ఉన్న గుంతలో పడటంతో బస్సు బెడ్డు విరిగింది.ఘటన సమయంలో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపి ప్రయాణికులను ఆదురుపల్లి బస్టాండ్‌లో దింపి వేరే బస్సులో నెల్లూరుకు తరలించారు. ఆదురుపల్లి నుంచి పెంచలకోన వెళ్లే రోడ్డు మార్గం అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని భక్తులు ప్రయాణికులు ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 7**



కీశు కీశెన్డెంగుం ఆనైచ్చాత్తన్
కలందు పేశిన పేచ్చరవం కేట్టిలైయో పేయ్ ప్పెణ్ణే
కాశుం పిఱప్పుం కలకలప్ప కైపేర్తు
వాశ నఱుంకుళలాయిచ్చియర్
మత్తినాల్ ఓశై ప్పడుత్త త్తయిరరవం కేట్టిలైయో
నాయగ ప్పెణ్పిళ్ళాయ్ నారాయణన్ మూర్తి
కేశవనై ప్పాడవుం నీ కేట్టే కిడత్తియో
దేశముడైయాయ్ తిఱవేలో రెమ్బావాయ్.

వివరణ: గొల్లభామల పెరుగు చిలికే సవ్వడి – కేశవ నామ స్మరణ ఈ పాశురంలో ఆండాళ్ గోదాదేవి మరొక గొల్లభామను నిద్ర లేపుతున్నారు. ఈమె సామాన్యురాలు కాదు, కృష్ణ భక్తిలో పిచ్చిది (పేయ్ ప్పెణ్ణే), మరియు గోపికలందరిలో నాయకత్వ లక్షణాలు కలిగిన తేజస్విని (దేశముడైయాయ్).

గోకులంలో తెల్లవారుజామున జరిగే సందడిని, ఆ శబ్దాలను వివరిస్తూ ఆండాళ్ ఆమెను ఇలా ప్రశ్నిస్తున్నారు:

1. పక్షుల కిలకిలారావాలు:

"ఓ వెర్రిదానా! తెల్లవారింది అని చెప్పడానికి గుర్తులు వినిపించడం లేదా? భరద్వాజ పక్షులు (వాన కోవెలలు) అన్నీ ఒకచోట చేరి 'కీచు కీచు' మంటూ తమ తమ భాషలో మాట్లాడుకుంటున్న ఆ కలకల శబ్దం నీ చెవిన పడటం లేదా?"

2. మథన ధ్వని – ఆభరణాల సవ్వడి:

"సుగంధ పరిమళాలు వెదజల్లే కురులు కలిగిన గొల్లభామలు, ఉదయాన్నే లేచి మజ్జిగ చిలుకుతున్నారు. వారు కవ్వంతో పెరుగును చిలుకుతుంటే... వారి మెడలోని కాసుల పేర్లు (కాశుం), మంగళ సూత్రాలు (పిఱప్పుం) కదిలి 'గల గల' మని చేసే శబ్దం, ఆ కవ్వపు చప్పుడు (మత్తినాల్ ఓశై) నీకు వినిపించడం లేదా?"

3. కేశవ నామ సంకీర్తన:

"మేమందరం ఆ నారాయణుని, ఆ కేశి అనే రాక్షసుని సంహరించిన 'కేశవుని' కీర్తిస్తూ పాడుతున్నాము. ఆ నామస్మరణ నీ చెవుల్లో పడుతున్నా కూడా, ఏమీ తెలియనట్లుగా ఇంకా పడుకొనే ఉన్నావా?"

దివ్య పిలుపు

"ఓ గోపికల నాయకురాలా! నీవు గొప్ప తేజస్సు (దేశముడైయాయ్) కలిగినదానివి. నీ నిద్ర మత్తును వదిలి, తలుపు తీసి బయటకు రా. మనమందరం కలిసి ఆ కేశవుని కీర్తించి, ఈ ధనుర్మాస వ్రతాన్ని జయప్రదం చేద్దాం."

సారాంశం: ఈ పాశురం ద్వారా ఆండాళ్ మనకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నారు. భగవంతుని సేవలో నాయకత్వం వహించే వారు ఆలస్యం చేయకూడదు. బాహ్య ప్రపంచంలోని శబ్దాలను (పక్షులు, మథన ధ్వని) గమనించి, అంతరంగంలో భగవంతుని మేల్కొలపాలి.

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**-రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# అక్షయ పాత్ర వంటశాల నిర్మాణానికి భూమి పూజ

**● పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, అక్షయ ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షులు వంశీధర..**



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** అక్షయ పాత్ర ఫౌండేషన్ మధ్యాహ్న భోజన వంటశాల నిర్మాణం చేపట్టడం ఒక బృహత్తర కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. స్థల దాత వి కే ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య భూ విరాళం ఇచ్చిన 1.50 ఎకరాల స్థలంలో అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ప్రవాస భారతీయులు వర్ణ పువ్వాడ ఆర్థిక సహాయంతో నిర్మిస్తున్న కేంద్రీకృత మధ్యాహ్న భోజన వంటశాల భూమి పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఇప్పటికే పాఠశాలలకు, అన్న క్యాంటీన్లకు ఎంతో అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యత గల ఆహారాన్ని సరఫరా చేస్తోందని ప్రశంసించారు. వారు గుడివాడ చుట్టుపక్కల ఉన్న పాఠశాలల కు మధ్యాహ్న భోజనం సరఫరా చేయుటకు సొంతంగా వంటశాల నిర్మించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ విలువలు ఉన్న ఒక గొప్ప సంస్థని వారు వంటశాల నిర్మాణం చేపట్టడం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. గుడివాడలో వంటశాల నిర్మాణం చేపట్టడం అందుకు స్థలం ఇచ్చిన కోదండరామయ్య, అమెరికాలో ఉంటూ జన్మభూమి గుడివాడను మరిచిపోకుండా వంటశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్న వర్ణ పువ్వాడ ఎంతో అభినందనీయులు అన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షులు వంశీధర దాస మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా భారతదేశంలో 23 లక్షల మంది ప్రజలకు ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానమై మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నామన్నారు. గుడివాడ చుట్టూ ఉన్న 150 పాఠశాలల్లో చదువుకుంటున్న 10 వేల మంది పిల్లలకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం అందించే విధంగా వంటశాల నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ పిఆర్ రఘునందన దాస, స్థల దాత కోదండరామయ్య వంటశాల దాత వర్ణ పువ్వాడ, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఆర్డిఓ జి.బాలసుబ్రహ్మణ్యం, ప్రఖ్యాత రైస్ మిల్లర్ వీరయ్య చౌదరి, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తుమ్మిడి సాంబశివరావు, కృష్ణాజిల్లా పల్సస్ సంఘం అధ్యక్షులు టంగుటూరి శ్రీనివాసు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాటూరు రంగనాథ్ పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలలో విద్యావికాస్ చిన్నారుల ప్రతిభ



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** అప్సా డెమోక్రాటిక్, గుడివాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ లెవెల్ ఆటల పోటీలలో లో విద్యావికాస్ హైస్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ పోటీలలో మొత్తం 16 క్రీడా అంశాలు నిర్వహించగా, విద్యావికాస్ హైస్కూల్ విద్యార్థులు 10 అంశాలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకొని మొత్తం 24 బహుమతులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ విజయం విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి, తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనం అని తెలిపారు. విజేతలైన విద్యార్థులను, క్రీడా ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పాఠశాల హెడమాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు చిన్నారులను అభినందిస్తూ ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించిన అప్సా డెమోక్రాటిక్ గుడివాడ డివిజన్ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాపు సేవా సమితి, కళాకారుల ఆధ్వర్యంలో.. స్వర్గీయ కైకాల వర్ధంతి కార్యక్రమాలు

**● కైకాల విగ్రహానికి నివాళులర్పించిన.. ప్రముఖులు.. ● కైకాల కళామందిర్ ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేసిన సేవాసమితి పెద్దలు, కళాకారులు..**



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** నవరస నటనా సార్వభౌముడు స్వర్గీయ కైకాల సత్యనారాయణ తృతీయ వర్ధంతి కార్యక్రమాలను గుడివాడ కాపు సేవాసమితి మరియు కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి పెద్దలు, కళాకారుల సంఘ నాయకులు కైకాల విగ్రహానికి నివాళులు అర్పించి.. జోహార్ కైకాల అంటూ నినాదాలు చేశారు. తెలుగు చలనచిత్ర రంగం ఉన్నంతకాలం ప్రజల హృదయాల్లో కైకాల నిలిచి ఉంటారని ఈ సందర్భంగా సేవాసమితి పెద్దలు కొనియాడారు. సాధారణ వ్యక్తిగా మొదలై లెజెండ్ స్థాయికి ఎదిగిన కైకాల ప్రజా నేతగా గుడివాడ, స్వగ్రామం కౌతవరం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కైకాల కృషి ఫలితంగా ఏర్పాటైన కైకాల సత్యనారాయణ కళామందిరం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవ తీసుకొని, కళాకారులకు పట్టణ ప్రజలకు కళామందిరం సేవలను అందుబాటులోకి తేవాలని కళాకారుల సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణ, మాజీ అధ్యక్షులు సుంకర గాంధీ, నల్లగంచు రాంబాబు, అధ్యక్షులు నరహరిశెట్టి ప్రసాద్,కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, ప్రభాకర నాట్యమండలి ప్రధాన కార్యదర్శి మట్టా రాజా, సేవా సమితి పెద్దలు మరియు కళాకారుల సంఘ నాయకులు ఆత్మూరి మల్లేశ్వరరావు, ముదిదాని సత్యనారాయణ, శాయన గాంధీ, పంజల శ్రీనివాసరావు, కోడేబోయిన రమేష్, ఆర్‌వీఎల్ నరసింహారావు, లోయ రాధాకృష్ణ, విస్సంశెట్టి కృష్ణ కిషోర్, బచ్చు రాధాకృష్ణ, గంటా చంద్రశేఖర, ఎం. వీరశేఖర్, వెంపల అప్పారావు, సనకా సుబ్బారావు, సుకమంచి మల్లిక్, ఇమేజ్ రవి, సత్యనారాయణ మూర్తి, వడ్డాది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నాట్య కిరణం పురస్కారం పొందిన విద్యాలయ విద్యార్థిని ఈడే సాయి పూజశ్రీ



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** శ్రీ ద్వారకా సాయి సేవా సమితి, శ్రీ ఉపద్రష్ట వారి సత్రం లో నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్యోత్సవం కార్యక్రమం లో విద్యాలయ ఇం. మీ. హై స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న విద్యాలయ విద్యార్థిని కుమారి ఈడే సాయి పూజశ్రీ ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహుతులను ఆకట్టుకుని పలువురి ప్రశంసలు పొందింది. పలువురు నృత్య కళాకారులు పాల్గొన్న ఈ ప్రదర్శనలో సాయి పూజశ్రీ ప్రదర్శించిన అభినయానికి గాను, జాతీయ స్థాయి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ వారి చే "సుప్రీం ఆర్టిస్ట్ అవార్డు- 2025" సర్టిఫికెట్ పొందటం తో పాటు 'సిద్ధేంద్ర నాట్య కిరణం' అవార్డు ను కూడా పొందింది. ఈ సందర్భం గా విద్యాలయ స్కూల్ లో జరిగిన అభినందన సభ లో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఈడే సాయి పూజశ్రీ ని అభినందించారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఇలాగే ఇంకా ఇలాంటి కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేసి లైఫ్ స్కిల్స్ ని ఇంప్రూవ్ చేసుకోవాలని విద్యాలయ డైరెక్టర్ బొప్పన శాంతి, విజయ భాస్కర్ లు అన్నారు.

# ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

-పెద్ద సంఖ్యలో పాల్గొన్న దైవ సేవకులు... క్రైస్తవ సంఘాల పెద్దలు..





**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో నిరంతరం కొనసాగుతున్న గుడివాడ అభివృద్ధి పనులు ఆటంకాలు లేకుండా ముందుకు సాగేలా దైవ సహాయం ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -సుఖద దంపతుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం మధ్యాహ్నం ఘనంగా జరిగాయి. వేడుకల్లో నియోజకవర్గ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో దైవ సేవకులు, క్రైస్తవ సంఘాల పెద్దలు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న విశ్వాసులు మరియు సంఘ పెద్దలతో ఎమ్మెల్యే రాము ఆప్యాయంగా మాట్లాడారు. వేడుకల్లో భాగంగా జరిగిన సభలో పలువురు దైవ సేవకులు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బైబిల్ లోని ముఖ్య అంశాలను ప్రస్తావిస్తూ, క్రీస్తు సందేశాన్ని వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ బైబిల్ లో ఉన్న మంచి వాక్యాలను మనందరం ఆచరించాలన్నారు. క్రిస్టియానిటీ అనేది ఒక జీవన మార్గమని, సమాజంలో ఎలా బతకాలో అనేక సందర్భాల్లో బైబిల్ లో మాటలు ఉన్నాయన్నారు. దైవ సేవకులు అంటే సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన వ్యక్తులని, దురాచారాన్ని అరికడుతూ, మత్తులో జోగుతున్న యువతను సన్మార్గంలో పెట్టాలని రాము విజ్ఞప్తి చేశారు. అనంతరం దైవ సేవకులు,కూటమి నేతలతో కలిసి క్యాండిల్ సర్వ్ చేసిన ఎమ్మెల్యే రాము - సుఖద దంపతులు, క్రిస్మస్ కేక్ కట్ చేసి, విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సెమీ క్రిస్మస్ వేడుకల్లో స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి కుమార్, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్ రావు, కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబశివరావు, కొడాలి రామరాజు, యేసుపాదం, మెరుగు మోజెస్, కనకాంబరావు, దాసే శ్యామ్, సాల్మన్ రాజ్, గద్దం ప్రకాష్ దాస్, గోకవరపు సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి, ఇమాన్యుయల్, సాల్మన్ రాజు, మరీదు కరుణ కుమారి, ప్రశాంతి, జయశ్రీ, మెటోరా, డేవిడ్, ప్రియానాధుడు, నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు, క్రైస్తవ సంఘాల పెద్దలు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి గ్రామంలో కలపాల శ్రీధర్ ( రాజబాబు ) ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** బాపులపాడు వీరవల్లి పంచాయతీ నారాయణపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలపాల శ్రీధర్ (రాజబాబు) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకుడు యార్లగడ్డ సతీష్ హాజరయ్యారు.టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, టీడీపీ రాష్ట్ర మహిళ నాయకురాలు మూల్పూరి సాయి కల్యాణీ, గ్రామ సర్పంచ్ పిల్లా అనిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమృతవల్లి సూర్యనారాయణ, వీరవల్లి పిఏసిఎస్ చైర్మన్ కలపాల నాని బాబు, తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర నారాయణపురం గ్రామస్తులతో కలిసి ఉత్సాహంగా క్రిస్మస్ కేకు కట్ చేశారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వమించారు క్రిస్మస్ పండుగను కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నారాయణపురం, లంబాడీ పేటకి చెందిన మొత్తం 315 మంది మహిళల కు చీరలు పంపిణీ చేశారు. అనంతరం విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ లోకానికి శాంతి, సహనం, ప్రేమ బోధించిన ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపు కుంటున్నారని అన్నారు. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని, అన్ని మతాలూ మానవత్వం, ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు.

# ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ పోటీలలో ప్రతిభ చాటిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థినీ



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** స్థానిక గుడివాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని వానబత్తిన రాజా కుమారి లెవెల్ లో నిర్వహించిన ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ (జాయినరీ) పోటీల లో ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకుంది. ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ వారు సిల్వర్ మెడల్ తో పాటు 10వేల రూపాయల నగదు ప్రైజ్ ను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనడం వల్ల మొదటగా, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. స్టేజ్ మీద మాట్లాడటం, ఇతరులతో పోటీ పడటం వల్ల భయం తగ్గుతుంది. అంతే కాక పోటీలు మీకు సమయ నిర్వహణ, క్రమశిక్షణ, లక్ష్య సాధన అలవాటు చేస్తాయి. ఇవన్నీ చదువులో కూడా ఉపయోగపడతాయి. పోటీల్లో పాల్గొన్న అనుభవం వల్ల నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్ పెరుగుతాయి. ఇవి ఉద్యోగాల్లో చాలా ముఖ్యమైనవి. కాబట్టి విద్యార్థులారా, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన పోటీల్లో చురుకుగా పాల్గొనండి. అవే మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి అని తెలియ చేసినారు అనంతరం విద్యార్థి రాజకుమారి అభినందనలు తెలియ చేసినారు. విద్యార్థికి కళాశాలల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల డైరెక్టర్ సుగుణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ బి.వి.ఈ ఎల్ నాయుడుతో పాటు కళాశాల సిబ్బంది అభినందనలు తెలియ చేసినారు.

# రెండో రోజుకు చేరిన అగ్ని నివారణ, ప్రథమ చికిత్స శిక్షణ తరగతులు





**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** గుడివాడ అగ్నిమాపక కేంద్రము పరిధిలో గల పెదపారుపూడి మండలం వానపాముల గ్రామం నందు గల విశ్వభారతి వైస్ వుడ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 03 రోజుల ప్రాదమిక అగ్ని నివారణ మరియు ప్రథమ చికిత్స శిక్షణ తరగతుల కార్యక్రమములో భాగముగా రెండవ రోజున తరగతులు నిర్వహించుట నిమిత్తం వెస్ట్ గోదావరి జిల్లా భీమవరం జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి కె. శ్రీనివాస రావు ముఖ్య అతిధిగా హాజరు అయ్యి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము నందు స్థానిక జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి వారు జె.ఆంజనేయులు, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ రామవరపు మంజుల, డీస్ చంద్ర శేఖరస్, ప్రిన్సిపాల్ కోడాలి సునీత, వైస్ ప్రిన్సిపాల్ అత్మూరి శిరీష లు పాల్గొనడం జరిగింది. రెండవ రోజున శిక్షకులకు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది వివిధ పద్ధతుల ద్వారా అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించడం, వారిచే నివారణ పద్ధతులు ప్రాధమికంగా వారిచే డెమో నిర్వహించడం జరిగింది.

# ఎంపీపీ సన్మానించిన గ్రామ కార్యదర్శులు



**విస్సన్నపేట,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గద్దల మల్లయ్యను గ్రామ కార్యదర్శులు పట్టు శాలువాతో సుగంధ పరిమళాలు ఎదజల్లే పూలదండలతో ఘన సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, గ్రామ కార్యదర్శులు విస్సన్నపేట ఈవో హరికృష్ణ కుమార్, సీనియర్ ఈవో గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర రావు ఆధ్వర్యంలోమంగళ వారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు లేకపోతే ప్రజలకు ఆహారం లభించదని, ఎండనకా, వాననకా, పగలనకా, రాత్రినక, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రైతు పంటలు పండించడం ద్వారా మనకు కావాల్సిన అనేక పంటలు, ఆహార పంటలు, వాణిజ్య పంటలు,నగదు పంటలు, వంటి వాటి ద్వారా దేశ జాతి ఆదాయం పెరుగుతుందని రైతు ఎన్నో బాధలను అనుభవించి మనకు ఆహార పదార్థాలు అందిస్తున్నారు. విద్యార్థులు పందిరిపల్లి రాజేష్, ఎం దినేష్, షేక్ మాహిర్, ఆర్మూరి షణ్ముఖ, గణేష్, అప్పికొండ గౌతమ్, రైతు వేషం ధరించి వివిధ సూక్తులు, తెలిపారు. రైతు గురించి రైతే రాజు, రైతు దేశానికి వెన్నుముక, రైతు లేనిదే దేశాభివృద్ధి చెందదని, ఆహార పదార్థాలను, నీటిని వృధా చేయరాదని, పూర్వకాలం నుంచి ఎంతోమంది రైతులు అనేక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడిని సాధించారని, రైతులు అభ్యున్నత కోసం మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ ఎనలేని సేవ చేశారని అందుకే ఆయన జయంతిని భారతదేశం మొత్తం జాతీయ రైతు దినోత్సవం గా జరుపుకుంటారని ప్రధానోపాధ్యాయులు తారపురెడ్డి భాస్కరరావు విద్యార్థులకు తెలిపారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం వితరణ





**అమలాపురం,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణం లో వెంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం దాతలు గుంటూరు సత్య వెంకట వర్మ దంపతులు మరియు పాటి ప్రభాకర్ దంపతులు,ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పేరూరి విజయలక్ష్మి తో కలిసి గుంటూరు సత్య వెంకట వర్మ, పాటి ప్రభాకర్ దంపతులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శనం చేసుకుని ప్రసాద వితరణ చేపట్టారు.ప్రతి మంగళవారం భక్తుల విరాళములచే ప్రసాద వితరణ చేయబడును గోత్రనామములతో పూజ చేయబడును. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

